بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 11

వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

15 మార్చి 2018, 26 జమాది ఉస్సాని 1439 హి.ఖ, 15 అమాన్ 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلِلّٰهِ الْمَشْرِقُ وَالْمَغْرِبُ
فَاَيْنَمَا تُوَلُّوْا فَثَمَّ وَجْهُ اللّٰهِ
اِنَّ اللّٰهَ وَاسِعٌ عَلِيْمٌ

"తూర్పు పడమరలు అల్లాహ్‌కు సంబంధించినవే, కనుక నీవు ఏ దిక్కు తిరిగినను నీకు అల్లాహ్ మొఖమే ప్రత్యక్షమగును. నిశ్చయముగా అల్లాహ్ వన ప్రదాత, సర్వజ్ఞుడు. అల్లాహ్ చూచుచున్నాడు."

(బఖ్రహ్ :116)

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసున్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసుల్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?. నమ్మకము లేకుండానే మీరు మీ మనోవాంచల ఉద్రేకతల నుండి నిలువగలరా?, నమ్మకము లేకుండానే మీరు మనశ్శాంతిని పొందగలరా?, నమ్మకము లేకుండానే మీలో స్వచ్ఛమైన మార్పును మీరు సృష్టించుకోగలరా?, నమ్మకము లేకుండానే మీరు నిజమైన ఆనందమును పొందగలరా?........అందుకే నమ్మకము లేకుండానే మీరు అంధాకారమైన జీవితము నుండి బయటకు రాలేరని, అదే విధముగా పరిశుద్ధ ఆత్మ మీకు లభించదనే విషయమును జ్ఞప్తియందుంచుకొనుము. నమ్మకమును కల్గిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే దేవున్ని వీక్షించెదరు. అనుమానాలు, అపోహాలను వీడిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే పాపముల నుండి విముక్తి పొందెదరు. తదుపరి పాపముల నుండి మీరు విముక్తి పొందుటకై మీలో నమ్మకమనే సంపదను పొందిన మీరు కూడ అదృష్టవంతులు. పాపము, నమ్మకము రెండు ఏకము కాలేవు. అత్యంత విషముగల పామును చూస్తూనే అది ఉన్నటువంటి పుట్టలో మీరు చేయి పెట్టగలరా?, అగ్ని గోళంతో నిండిన రాళ్ళ వర్షం కురుస్తున్న చోట లేదా పిడుగులు పడుచున్న చోట లేదా రక్తంను చిందించూ సింహం వేటాడు ప్రదేశములో లేదా మానవ సంతానాన్ని నాశనం చేయు ప్లేగ్ వ్యాధి వంటి అంటువ్యాధులు ప్రభలు ప్రదేశములో నీవు నిలువగలవా?. ఒకవేళ నీకు ఆ పాముపై, పిడుగుపై, ప్లేగ్ వ్యాధిపై, సింహంపై ఉన్నట్లుగా దేవునిపై నమ్మకమే ఉన్నచో వాటికి భిన్నముగా నడుచుకుంటూ, దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శిస్తూ మీరు అతని శిక్షకు గురి కావడం అనేది జరుగదు. లేదా స్వచ్ఛత, అభిమానంలో మీరు అతనితో అనుబంధమును తెంచుకోలేరు.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు. మీకు నమ్మకమే కలుగలేదు. ఎందుకనగా దాని రుగ్మతలను మీరు ఇంత వరకు రుచి చూడలేదు. అందుకు గల కారణం నేటికి మీరు పాపములను వీడలేదు, మీరు వేయవలసిన ముందడుగు ఇంత వరకు వేయలేదు, మీరు భయపడవలసిన విధముగా భయపడడం లేదు. కావున మీరే ఒకసారి ఆలోచించండి, ఒక పుట్టలో పాము ఉన్నదని తెలిసిన వ్యక్తి ఆ పుట్టలో ఏనాడైన తన చేయిని పెట్టగలడా?, తాను ఆరాగించే భోజనంలో విషం ఉన్నదని తెలిసిన వ్యక్తి ఏనాడైన ఆ భోజనంను భుజించగలడా?, ఒక గుహలో సింహము ఉన్నదని తెలసి కూడ ఒక వ్యక్తి అజాగ్రతగా, అవివేకిగా ఏ విధముగా ఆ గుహ వైపు అడుగులు వేయగలడు?. అలాంటప్పుడు మీ కన్నులు, మీ చెవులు, మీ చేతులు, మీ పాదములు ఎందుకని పాపములు చేయుచున్నవి. ఒకవేళ మీకు దేవునిపై, మంచి చెడులపై నమ్మకమే ఉన్నచో, నమ్మకముపై పాపము ఏనాడు ఆధిక్యతను సాధించదు. మిమ్ములను కాల్చి, బూడిదగా మార్చి, మీ స్వరూపానే నాశనం చేయు అగ్నిని చూసాూనే స్వయముగా మిమ్ములను మీరే ఆ అగ్నికి ఎందుకు ఆహుతులను చేసుకొందురు?. నమ్మకపు గోడలు ఆకాశము నంటుకొని ఉన్నాయి. షైతాన్ వాటిని అదిరోహించలేదు. అందుకే పరుశుద్ధింపబడిన వారందరు నమ్మకముతోనే పరుశుద్దింపబడినారు. నమ్మకము దు:ఖమును భరించూ శక్తినిచ్చును. అంతేగాకా ఒక చక్రవర్తిని కూడ పీఠము నుండి దించివేసి అతనికి సాధారణ జీవితమును నొసంగును. నమ్మకము ప్రతి కష్టమునకు సులువు మార్గమును చూపును. నమ్మకము దేవున్ని చూపును. ఇతర పాప విమోచన మార్గములన్నియు అసత్యమైనవి. సమ్మతం కాని ధాన ధర్మములన్నియు వ్యర్థమైనవి. ప్రతి పరిశుద్ధత నమ్మకమనే మార్గము ద్వారనే లభించును. పాపముల నుండి కాపాడునది, దేవున్ని ప్రసన్నతను చేయునది, దేవ దూతలతో స్వచ్ఛతలో, అనుబంధములో ముందడుగు వేయున్నట్లు చేయునది కేవలం నమ్మకము ఒక్కటే. నమ్మకమనే సాధనమును ప్రవేశపెట్టని ప్రతి ధర్మము అసత్యమైనదే. స్వచ్ఛమైన విధానాల ద్వారా దేవున్ని ప్రసన్నత చేయించలేని ప్రతి ధర్మము నిరాధారమైనది. పురాతన గాథలు కాకుండా మరేమియు లేని ప్రతి ధర్మము మృత ధర్మమే. గతంలో దేవుడు ఏ విధముగా యున్నాడో నేడు కూడ అలాగే యున్నాడు. అతని శక్తులు గతంలో ఏ విధముగా యుండెనో నేడు అదే విధముగా గలవు. గతంలో నిదర్శనాలు చూపినట్లుగా నేడు అతడు నిదర్శనాలను చూపగలడు. అలాంటప్పుడు మరి నీవెందుకు కేవలం గాథలతోనే సంతృప్తి చెందుచున్నావు. (రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 66-68)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# సంతాన శిక్షణ - నమాజులు సలుపుట అలవర్చు విషయములో తల్లుల బాధ్యతలు

**ఉపన్యాసకురాలు:** గౌ॥ షమీమ్ అఖ్తర్ గ్యాని ఖాదియాన్

అనువాదకులు : హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్.

గౌరవనీయులైన సోదరీమణులారా!

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు

శుభకరమైన ఈ వార్షిక సభలో సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదముతో నేడు నా ఉపన్యాస శీర్షిక అయిన 'సంతాన శిక్షణ - నమాజులు సలుపుటను అలవర్చు విషయములో అహ్మదీ తల్లుల బాధ్యతలు' గురించి కొన్ని విన్నపములు చేయుటకు సాహసించుచున్నాను.

సోదరీమణులారా! ఉపన్యాస ఆరంభములో నేను పఠించిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తి అనువాదమిట్లు గలదు. అతడు అనగా దేవుని దాసుడు లేదా దాసి 40 సంవత్సరముల వయసుకు చేరినప్పుడు ఇట్లు ప్రార్థన చేయును. ఓ నా ప్రభువు! నాకు, నా తల్లిదండ్రులకు నీవు ప్రసాదించిన బహుమతులకు కృతజ్ఞత తెలుపు దానిగా, నీవు రాజీ పడు సత్కార్యములొనరించు దానిగా నన్ను అనుగ్రహించుము. నా కొరకు నా సంతతిని కూడ సంస్కరించుము. నిశ్చయముగా నేను నీ వైపునకే మోకరిల్లువాడను. నిస్సందేహముగా నేను విధేయులలోని వాడాను.

పవిత్ర ఖుర్ఆన్ మనకు బోధించిన وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُوْنِ ప్రకారము అనగా అల్లాహ్ తఆలా ప్రార్థన కొరకే అల్లాహ్ తఆలా మానవున్ని పుట్టించెనని మనకందరికి బాగుగా తెలిసిన విషయమే. ఈ ప్రార్థన రెండు భాగములలో విభజించబడెను. ఒకటి అల్లాహ్ తఆలా హక్కులు రెండవది ప్రజల హక్కులు. ఈ రెండు హక్కులను మానవుడు చెల్లించనంత వరకు అతడు మానవునిగా కీర్తించబడలేదు. ఈ హక్కుల చెల్లింపు అత్యంత ప్రాముఖ్యత వలన పవిత్ర ఖుర్ఆన్‌లో వందల సార్లు తమ ప్రార్థన ప్రత్యేకంగా నమాజులు సలుపుట గురించి సూచించెను.

ప్రపంచములో ప్రతి పురుషుడు లేదా స్త్రీ వివాహము చేసుకున్నప్పుడు తమకు సంతానము మాత్రమే కాక ఆరోగ్యవంతమైన సంతానము కలిగి తమ వ్యాపారమును నడిపించాలని, తమ ఆస్థిని పర్యవేక్షించాలని ఆశించును. అనగా ధనవంతుడైనచో తన వ్యాపారమును కొనసాగించాలని, పేదవాడైనచో పెద్దగైన తరువాత తమకు అండగా నిలబడాలని కోరును. కాని కుమారుడు పెరిగి మతమునకు ప్రపంచము పై ప్రాధాన్యత నివ్వాలని ఆశించే వర్గము కూడ యున్నది. మా ధర్మము సదా ప్రపంచమును శాసించాలని వారు కోరుకుంటారు. ఈ వర్గము నేడు ప్రపంచములో అహ్మదీ తల్లుదండ్రుల వర్గము. మా సంతానము ధర్మ సేవకులుగా మారాలని, అల్లాహ్ తఆలా సాన్నిహత్యము పొందాలని వీరు ఎల్లప్పుడు కోరుకుంటారు. ఈ స్ఫూర్తి, ఈ కోరిక వల్లనే తల్లులు తమ సంతానము జన్మించక ముందే తమ సంతానమును సమర్పించుటకు సిద్ధమైతారు. ఇదే స్ఫూర్తి అహ్మదీ తరాలలో తరలుచున్నది. అహ్మదియ్య జమాఅత్ ఈ బృందము మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రగతి చెందుచు దూసుకుపోవుచున్నది. ఈ లక్ష్య సాధనలో అహ్మదీ తల్లులు సంతాన సంస్కరణ రూపంలో మౌనముగా తమ కీలక పాత్ర పోషించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"తనకు సంతాన కోరిక ఎందుకు కలుగుచున్నదో మానవుడు ఆలోచించవలెను. ఎందుకనగా దాహము ఏర్పడినట్లు ఆకలి కలిగినట్లు దీనిని సహజ కోరిక వరకు మాత్రమే పరిమితం చేయకూడదు. ఒక ప్రత్యేక దశ దాటినప్పుడు సంస్కరణ పట్ల తప్పక చింతించవలెను. అల్లాహ్ తఆలా మానవున్ని తమ ప్రార్థన కొరకే పుట్టించెను. అతడిట్లనెను. وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُوْنِ (అజ్జారియాత్:57) ఇక మానవుడు స్వయముగా విశ్వాసి, దాసుడు కానప్పుడు తన జీవిత ఉద్దేశమును పూర్తి చేయలేడు. ప్రార్థన హక్కును పూర్తిగా చెల్లించడు. పాపములలో లీనమై జీవితమును గడుపును. పాపము తరువాత పాపము చేయును. ఇటువంటి వ్యక్తి సంతానమును కోరు ఉద్దేశమేమిటి ? కేవలం పాపము చేయుటకు తమకు బదులు మరో ఉత్తరాధికారిని విడిచిపెట్టి పోవును. తానేమైనా తక్కువా ? మరింకా సంతానమును ఎందుకు కోరుకుంటున్నాడు."

సోదరీమణులారా! సంతాన సంస్కరణ ఎంతో ముఖ్యమైన బాధ్యత. ఇందులో అన్నిటికంటే ముఖ్యమైన విషయమేమనగా తనను పుట్టించిన నిజమైన దేవునితో సంతానమును జోడించవలెను. సృష్టి, ప్రజల మధ్య ఎంత గట్టి బంధము ఏర్పరచవలెననగా ప్రపంచములోని ఏ శక్తి, ఏ అనుమానము ఈ బంధమును బలనహీనము చేయకూడదు. తమను పుట్టించిన వాని రంగు పడునట్లు మొదటి రోజు నుండే తమ సంతానమును సంస్కరించవలెను. ఈ స్థితిని వర్ణించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంత చక్కగా చెప్పిరి.

ابتدا سے تیرے ہی سایہ میں میرے دن کٹے
گود میں تیری رہا میں مثلِ طفلِ شیر خوار

అనగా మొదటి నుండి నీ నీడలోనే నా రోజులు గడిచెను. ఒక చిన్న బాలుని వలె నీ ఒడిలో నేను యుంటిని.

సంతాన సంస్కరణ వాస్తవమును స్పష్టము చేయుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"నేను పుణ్య, దైవభీతి గల, ధర్మ సేవకులైన సంతానమును కోరుకుంటున్నాని ఎవరైనా చెప్పినచో తనను స్వయముగా తమ స్థితిని మార్చుకొనినచో అతని మాట కేవలం ప్రకటన మాత్రమే అగును. తాను మాత్రము పాపము, నేరముల జీవితము గడుపుచు పుణ్య, దైవభీతి గల సంతానమును కోరుచున్నానని చెప్పినచో అతడు తన ప్రకటనలో అసత్యుడగును. పుణ్య, దైవభీతి గల సంతానము కోరే ముందు తాను స్వయముగా తమను తాము సంస్కరించుకొనవలెను. తమ జీవితమును నిష్ఠాపర జీవితముగా మార్చుకోవలెను. అప్పుడతని కోరిక ఫలితమునిచ్చు కోరిక అగును. ఇటువంటి సంతానము యదార్థముగా పుణ్యములను వీడునట్లగును. కేవలం మా పేరు కొనసాగాలని, మా ఆస్థి పాస్థులకు వారసడు కావాలని లేదా వారు పేరు ప్రఖ్యాతలు పొందాలని ఈ కోరిక కోరినచో ఇటువంటి కోరిక నా దృష్టిలో అన్యారాధన అగును."

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 560, 561 క్రొత్త ఎడిషన్)

మరో చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"మార్గదర్శకము, సంస్కరణ వాస్తవానికి అల్లాహ్ పని. గట్టిగా వెంటాడుట, ప్రతి విషయములో మొండితనముతో హద్దులు దాటుట అనగా ప్రతి విషయములో పిల్లలను చీదరించుకొనుట, హెచ్చరించుట వలన మార్గదర్శనమునకు మనమే యజమానులమని, మన ఇష్ట ప్రకారము అతన్ని ఒక దారిన నడిపించదలచినమని బహిర్గతమగును. ఇదొక రకమైన రహస్య అన్యారాధన. మన జామఅత్ దీని నుండి దూరముండవలెను....మేము మా పిల్లల కొరకు దుఆ చేస్తాము. సూచన ప్రాయంగా విద్యా ప్రమాణాలు, నిబంధనలను పాటిస్తాము. ఇంతకు మించి మరేమియును చేయము. అనంతరం అల్లాహ్ తఆలానే నమ్ముతాము. పుణ్య విత్తనమైనచో అది తన నిర్ణీత సమయములో సశ్యశ్యామలమగును."

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 309 క్రొత్త ఎడిషన్)

సోదరీమణులారా! సంతాన సంస్కరణ కొరకు అన్నిటికంటే పెద్ద బాధ్యత అహ్మదీ తల్లులమైన మనపై గలదు. కనుక గుర్తుంచుకోవలసిన విషయమేమనగా సంతాన సంస్కరణ గురించి ఇస్లాం సూచించిన మొదటి

(10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

హ॥జ్రత్ ఆయిషా (ర) ఇలా ఉల్లేఖించిరి. ఎవరి అంత్యక్రియ ప్రార్ధనలో వంద మంది ముస్లిములు పాల్గొని, వారందరు అతని క్షమాపణ కోసం సిఫారిసు చేయుదురో వారి సిఫారిసు అతనికోసం ఆమోదించబడును.

మరొక కథనములో ఇలా గలదు. ఒక వ్యక్తి పార్ధివ దేహం వెళ్ళగా ప్రజలు ఆ వ్యక్తిని పొగడడం మొదలు పెట్టినచో అతను తప్పక స్వర్గమునకు వెళ్ళునని ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి.

కొన్ని రోజుల క్రితం గౌ॥ మిర్జా అజీజ్ అహ్మద్ (ర) గారి సుపుత్రులుగౌ॥ మిర్జా గులాం అహ్మద్ గారు 78 సంవత్సరాల వయస్సులో మృతి చెందిన విషయం మీ అందరికి తెలిసిందే. అకస్మత్తుగా గుండే నొప్పి రావడంతో వారు మరణించిరి. ఇన్నా లిల్లాహ్ వ ఇన్నా ఇలైహి రాజివూన్. చాలా కాలం నుండే వారికి గుండె నొప్పి ఉన్నప్పటికి ఒక్కసారిగా వారికి గుండెపోటు రావడం వలన వెంటనే వారు తమ గృహములోనే మరణించిరి.

మిర్జా గులాం అహ్మద్ గారి సేవలు ఈ విధముగా గలవు. వీరు నాజిర్ తాలిమ్‌గా పని చేశారు. చాలా కాలం వరకు ప్రాంతీయ ఎడిష్నల్ నాజిర్‌గా కూడ బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత నాజిర్ దివాన్‌గా కూడ సేవలందించిరి. వీరు 1996 నుండి 2018 వరకు నేను వీరిని నాజిర్ ఆలాగా నియమించే వరకు నాజిర్ దివాన్‌గా సేవలందించిరి. ఆ తరువాత 2012 నుండి 2018 వరకు సదర్ మజ్లిస్ కార్‌పర్దాజ్‌గా కూడ బాధ్యతలు చేపట్టిరి. ఆ తరువాత మియాం ఖుర్షీద్ అహ్మద్ గారి పరమపదించిన తరువాత నేను వీరిని నాజిర్ ఆలా మరియు సదర్ సదరంజ్‌మన్ అహ్మదియ్యాగా నియమించితిని. ఆదే విధముగా వీరు మజ్లిస్ వఖ్ఫేజదీద్ కమిటి సభ్యులు. 2016 నుండి 2018 వరకు వీరు సదర్ వఖ్ఫేజదీద్‌గా సేవలందించిరి.

దివాన్ కార్యాలయంలో ఎక్బాల్ గారు ఉన్నారు. వీరు ఇలా తెల్పిరి. మియాం సాహెబ్ గారిని నాజిర్ దీవాన్‌గా నియమించినప్పుడు వీరి కార్యాలయంలో తక్కువ ఉద్యోగులు ఉండేవారు. కేవలం ఇద్దరు క్లర్కులు ఉండేవారు. ఒక సహాయకుడు ఉండేవారు.పని ఎక్కువగా ఉన్నప్పుడు మియాం అహ్మద్ గారు మాతో పాటు కూర్చొని పని చేసేవారు. ఉత్తరములు వచ్చిన విషయమును తేదిలను, సమాధానలకు చెందిన విషయాలను గూర్చి రిజిష్టర్ పొందుపర్చడంలో మాకు సహకరించేవారు.

వీరి కార్యాలయ సేవకుడు ఒకరు ఇట్లు వ్రాసిరి. నజారత్ దీవాన్ నుండి వీరి తబాదిలా నాజిర్ ఆలాగా అయినప్పుడు స్వయముగా వీరు మాతో కలవడానికి వచ్చి, నేను మీతో వీడ్కోలు తీసుకోవడానికి వచ్చాను అని తెల్పిరి. అందుకు మేము దు:ఖములో మునిగిపోతిమి. మియాం గారు మీరు ఇక్కడే ఉండండి. లేదా మమ్ములను మీతో పాటు తీసుకవెళ్ళండి అని విన్నవించుకోగా, నేను ఖలీఫతుల్ మసీహ్ ఆదేశంలో వెళ్ళుచున్నానని చిరునవ్వుతో సమాధానం ఇచ్చిరి. అనంతరం తమ దేవుని ఆదేశంతో అతని వద్దకు చేరుకొనిరి.

అల్లాహ్ తాలా వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా! క్షమాపణ , కరుణతో వ్యవహరించుగాకా! వారి కుటుంబ సభ్యులు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించే భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హ॥జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు త:ఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 09 ఫిబ్రవరి 2018 ( 09 తబ్లీఘ్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ

హ॥జ్రత్ ఆయిషా (ర) ఇలా ఉల్లేఖించిరి. ఎవరి అంత్యక్రియ ప్రార్ధనలో వంద మంది ముస్లిములు పాల్గొని, వారందరు అతని క్షమాపణ కోసం సిఫారిసు చేయుదురో వారి సిఫారిసు అతనికోసం ఆమోదించబడును.

(సహి ముస్లిం కితాబుల్ జనాయిజ్, ....హదీస్ 2198)

మరొక కథనములో ఇలా గలదు. ఒక వ్యక్తి పార్ధివ దేహం వెళ్ళగా ప్రజలు ఆ వ్యక్తిని పొగడడం మొదలు పెట్టినచో అతను తప్పక స్వర్గమునకు వెళ్ళునని ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి.

(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్......1367)

ఈ రోజు నేను రెండు జనాజ నమాజ్‌లను చదువించవలసి ఉండెను. కావున అంత్యక్రియ ప్రార్ధనలు, సమాధి చేయు విధానం గురించి కొన్ని హదీసులను, హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తులను, ధర్మశాస్త్ర సిద్ధాంతాలను ప్రస్తావించాలని నేను ముందుగా భావించాను. కాని నేడు ఈ అంశం ఆధారముగా హదీసులను, పంక్తులను తెలియజేయుట సాధ్యపడదు. ఎందుకనగా విశ్వసనీయతతో సమర్పణ హక్కును చెల్లించిన, ఖిలాఫత్ పట్ల విధేయతను చూపిన అత్యంత సేవాభావం కల్గిన ఒక జమాఅత్ సేవకుని గూర్చి నేను నేడు మీకు చెప్పదలిచాను. వారి పరోక్ష జనాజ నమాజ్‌ను కూడ నేడు చదివించెదను. వారిని గూర్చి అనేక విషయములు తెలియడం జరిగింది. వారిని గూర్చి ప్రజలు పంపిన అభిప్రాయాలలో నుండే నేను కేవలం 5వ వంతు అభిప్రాయాలను ఎంచుకున్నాను. నేను ఎంచుకున్న ఆ అభిప్రాయాలే బహుశా అతి కష్టముగా పూర్తి కావచ్చును. వాస్తవానికి ఈ ఘటనలన్నియు ఒక జీవిత సమర్పితుని కొరకు, హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వంశస్థులక, పదవి దారులకు, జమాఅత్ సభ్యుల కొరకు ఆచరించదగిన, ఆదర్శప్రాయముగా గలవు.

కొన్ని రోజుల క్రితం గౌ॥ మిర్జా అజీజ్ అహ్మద్ (ర) గారి సుపుత్రులుగౌ॥ మిర్జా గులాం అహ్మద్ గారు 78 సంవత్సరాల వయస్సులో మృతి చెందిన విషయం మీ అందరికి తెలిసిందే. అకస్మత్తుగా గుండే నొప్పి రావడంతో వారు మరణించిరి. ఇన్నా లిల్లాహ్ వ ఇన్నా ఇలైహి రాజివూన్. చాలా కాలం నుండే వారికి గుండె నొప్పి ఉన్నప్పటికి ఒక్కసారిగా వారికి గుండెపోటు రావడం వలన వెంటనే వారు తమ గృహములోనే మరణించిరి.

గౌ॥ మిర్జా గులాం అహ్మద్ గారు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మునిమనువడు. అనగా హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జేష్ఠ పుత్రుడైనా మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి మనుమడు. అదే విధముగా హ॥జ్రత్ మిర్జా అజీజ్ అహ్మద్ గారి కుమారులు. వారి తల్లి గౌ॥ సాహెబ్జాది నసీర భేగం గారు హ॥జ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ (ర) గారి పెద్ద కుమార్తె. ఈ విధముగా వారు హ॥జ్రత్ మీర్ ఇస్‌హాఖ్ (ర) గారి మనుమడు. ఆపై మా భావ గారు కూడ. ఈ వంశపారపర్యంను అంతగా ప్రస్తావించవలసిన

అవసరం లేదు. వాస్తవానికి ఈ వంశపారపర్యాన్ని కూడ తగ్గించే అటువంటి ఘనత వారి సేవాదృక్పత విశిష్టతలలో గలవు. వాటిని నేనిప్పుడు మీముందు ప్రస్తావించెదను. ధార్మిక సేవకులు, జీవిత సమర్పితులు. వారు బలహీనముగా, అనారోగ్యముగా, వారి పెద్ద సోదరుడు మరణించాడనే బాధలో ఉన్నాకూడ నేను వారిని నాజిరే ఆలాగా నియమించగా, వారి బాధ్యతలన్నింటిని వారు ఎంతో సంతోషముగా, శ్రద్ధతో నిర్వహించిరి. కార్యలయమునకు వచ్చేవారు. కార్యక్రమాలలో పాల్గొనేవారు. వారు మరణించుటకు ఒక్కరోజు ముందు కూడ జామియాలో కంఠస్త శాఖకు చెందిన ఒక కార్యక్రమము నిర్వహించబడెను. వీరు ఆ కార్యక్రమములో పాల్గొని కంఠస్తం పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంస పత్రములు అందించిరి. ఆ తరువాత సాయంకాలం వేళ ఖుద్దాముల్ అహ్మదియ్య ఏర్పాటు చేసిన కార్యక్రమములో పాల్గొనిరి. మరణించిన రోజు ఉదయం కూడ అనేకుల గృహాలను సందర్శించిరి. అనారోగ్యులను పరామర్శించిరి. మస్జిద్ ముభారక్‌లో 5 పూటల నమాజ్‌లను సల్పిరి. జీవిత సమర్పితునిగా వారి జీవితం మే 1962 నుండి ప్రారంభమైనది. వారు ప్రభుత్వ కళాశాల లాహోర్ నుండి ఎమ్.ఏ పొలిటికల్ సైన్స్ చేసిరి. అనంతరం పబ్లిక్ కమీషన్ పరీక్ష వ్రాసి ఉత్తీర్ణులైరి. వారు స్వయముగా నాకిట్లు తెల్పిరి. ఈ పరిక్ష చాలా కఠినమైనది. అతి కష్టమ్మీద ఉత్తీర్ణులైతారని ప్రజలు చెప్పుకొంటారు. అందుకే నేను ఈ పరిక్షను వ్రాసితిని. ఎక్కడా ఉద్యోగం లభించనందునకు ఇక్కడికి వచ్చారని ఎవరు అనకూడదని ప్రాపంచిక పరంగా ఉత్తీర్ణుడైన తరువాతనే జీవితము సమర్పించాలనే ఉద్దేశముతో కూడ ఈ పరిక్ష వ్రాసియుంటిని. అందులో వారు ఉత్తీర్ణులు అయినా కూడ వారు ప్రభుత్వ ఉద్యోగం చేయలేదు. ఆ విధముగా వారు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో చేరకుండా జీవితంను అంకితం చేసిరి. ఆ తరువాత వారిని రెండవ ఖలీఫా గారు మేనేజింగ్ ఎడిటర్ రివ్యూయూ ఆఫ్ రిలిజియన్ రబ్వా బాధ్యతలు అప్పగించిరి. అంతేగాకుండా రెండవ ఖలీఫా గారు నీ నేర్చుకున్న ప్రాపంచిక విద్యతోపాటు ధార్మిక విద్యనుకూడ నేర్చుకొమ్మని సూచించిరి. అందుకు వారు హజ్రత్ సయ్యద్ మీర్ దావూద్ అహ్మద్ గారి వద్ద హదీస్ మరియు ఇతర ధార్మిక విద్యను నేర్చుకొనిరి. హజ్రత్ మీర్ దావూద్ అహ్మద్ గారు రివ్యూయూ ఆఫ్ రిలిజియన్‌కు ఎడిటర్‌గా బాధ్యతలు చేపట్టుచుండిరి. పైగా వారు వీరికి మామగారు కూడ అవుతారు. వీరి మొదటి పేరు మిర్జా సయీద్ అహ్మద్. తరువాత రెండవ ఖలీఫా గారు వీరి తల్లిగారి కోరిక మేరకు మిర్జా అహ్మద్ అని నామకరణం చేసిరి. మిర్జా సయీద్ అహ్మద్ అని నామకరణం చేయకూడదని వారు (ర) బహుశా సీరతుల్ మహ్దిలో చదివి ఉంటారు. మిర్జా సయీద్ అహ్మద్ గారి మొదటి తల్లి ద్వారా ఒక కుమారుడు జన్మించెను. అతడు యుక్త వయస్సుకు చేరుకొని మరణించెను. యు.కేలో కూడ వారు విద్యాభ్యాసం చేశారు. మిర్జా ముజఫ్ఫర్ అహ్మద్ మొ॥ వారు వారి తోటి విద్యార్థులు.ఒకవేళ వీరి పేరు మార్చినచో మిర్జా అజీజ్ అహ్మద్ గారి మనస్సు బాధపడుననే విషయంను కూడ వీరి తల్లి రెండవ ఖలీఫా గారికి తెలిపినది. కావున వారు సంతృప్తి చెందు విధముగా నామకరణం చేయమనిరి. అందుకు రెండవ ఖలీఫా గారు అలా అయినచో వారి తండ్రి మనస్సు బాధ పడకుండా ఉండే విధముగా వారి పేరు పెట్టెదమని వారు (ర) మిర్జా గులాం అహ్మద్ అని నామకరణం చేసిరి. ఆ తరువాత రెండవ ఖలీఫాగారు మేము మాత్రం వీరిని మిర్జా అహ్మదని అని మాత్రమే పిలుచెదమని కూడ తెల్పిరి. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపరమపదించి చాల కాలం కానందున నేను వీరిని గులాం అహ్మద్ అని పిలువడం కష్టమని తెల్పిరి. 1964లో వీరి వివాహం మా సోదరితో జరిగింది. వీరి నిఖా మౌలాన జలాలోద్దిన్ శంష్ గారు చదువించిరి.ఆ కాలంలో రెండవ ఖలీఫా గారు అనారోగ్యముతో బాదపడుచుండిరి. ఈ విధముగా వీరికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తేలు గలరు. వీరి ఇరువురు కుమారులు జీవిత సమర్పితులు. మిర్జా ఫజల్ అహ్మద్ గారు రబ్వాలో నాజిర్ తాఅల్లిమ్‌గా బాధ్యతలు చేపట్టచుండిరి. రెండవ కుమారుడు మిర్జా నాసిర్ అహ్మద్ గారు యూకేలో గల జామియా అహ్మదియ్య ప్రిన్సిల్ ఫల్‌గా బాధ్యతలు చేపట్టు చుండిరి. అదే విధముగా మిర్జా ఏహ్‌సాన్ అహ్మద్ గారు అమెరికాలో ఉన్నారు. వీరు కూడ చూడడానికి ప్రాపంచిక ఉద్యోగం చేయచున్న అక్కడ అధికముగాజమాఅత్ సేవలోనే నిమగ్నమై ఉన్నారు. జాతీయ స్థాయి కార్యవర్గంలో వారు ఆర్థిక కార్యదర్శిగా, మరియు జల్సా సాలాన అధికారులుగా బాధ్యతలు చేపట్టుచున్నారు. వారి ఒక కుమార్తే పేరు అమ్తుల్ వలి జుబ్దా. రెండవ కుమార్తే పేరు అమ్తుల్ అలి జుహ్‌ర. వీరు మీరు మస్ఊద్ అహ్మద్ గారి కుమారుడైన మీర్ మహమూద్ అహ్మద్ గారి భార్య. వీరు కూడ జీవిత సమర్పితులు. ప్రస్థుతం వీరు ఆరోగ్య శాఖకు నాజింగా ఉన్నారు.

మిర్జా గులాం అహ్మద్ గారి సేవలు ఈ విధముగా గలవు. వీరు నాజిర్ తాలిమ్‌గా పని చేశారు. చాలా కాలం వరకు ప్రాంతీయ ఎడిష్నల్ నాజిర్‌గా కూడ బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత నాజిర్ దివాన్‌గా కూడ సేవలందించిరి. వీరు 1996 నుండి 2018 వరకు నేను వీరిని నాజిర్ ఆలాగా నియమించే వరకు నాజిర్ దివాన్‌గా సేవలందించిరి. ఆ తరువాత 2012 నుండి 2018 వరకు సదర్ మజ్లిస్ కార్‌పర్దాజ్‌గా కూడ బాధ్యతలు చేపట్టిరి. ఆ తరువాత మియాం ఖుర్షీద్ అహ్మద్ గారి పరమపదించిన తరువాత నేను వీరిని నాజిర్ ఆలా మరియు సదర్ సదరంజుమన్ అహ్మదియ్యాగా నియమించితిని. అదే విధముగా వీరు మజ్లిస్ వఖ్ఫేజదీద్ కమిటి సభ్యులు. 2016 నుండి 2018 వరకు వీరు సదర్ వఖ్ఫేజదీద్‌గా సేవలందించిరి. అన్సారుల్లాహ్‌లో వివిధ శాఖలు వారికి అప్పగించబడినవి. అనంతరం నాయబ్ సదర్ సఫే దువ్వమ్‌గా ఉండిరి. అనంతరం నాయబ్ సదర్‌గా ఎన్నికైనారు. 2004 నుండి 2009 వరకు సదర్ మజ్లిస్ అన్సారుల్లాగా కూడ బాధ్యతలు చేపట్టిరి. ఖుద్దాముల్ అహ్మదియ్యలో మోహతమీమ్‌గా కూడ చాలా కాలం వరకు సేవలందించిరి. అనంతరం నాయిబ్ సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజీయగా కూడ ఎన్నికైరి. ఎడిటర్ రివ్యూ ఆఫ్ రిలీజియన్స్‌గా ఉండిరి. అదే విధముగా మూడవ ఖలీఫా గారి ప్రైవేట్ సెక్రటరిగా కూడ సేవలందించిరి. ఖిలాఫత్ లైబ్రేరి కమిటి సదర్‌గా కూడ ఉండిరి. బయూతుల్ హంద్ సోసైటి రబ్వాకు సదర్‌గా ఉండిరి. ఫజ్లే ఉమర్ ఫౌండేషన్‌కు డైరెక్టర్‌గా ఉండిరి. ఇదే విధముగా జల్సా సాలానలో కూడ అనేక సంవత్సరాలు సేవలందించిరి. రబ్వాలో జల్సా సాలాన నిర్వహించినంత కాలం నాయబ్ అఫ్సర్ జల్సా సాలానగా, నాజిమ్ మిహ్నత్, తబర్రుకాత్ కమిటి అధ్యక్షులుగా, రిజిస్టర్ రివాయాత్ సహాబా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కమిటి సభ్యులుగా ఉండిరి. మజ్లిస్ ఇఫ్తా సభ్యులుగా కూడ ఉండిరి. తారీఖే అహ్మదియ్యత్ కమిటి సభ్యులుగా ఉండిరి. ఖిలాఫత్ కమిటి సెక్రటరీగా ఉండిరి. మేనేజింగ్ డైరెక్టర్ అష్షిర్కతుల్ ఇస్లామియ్యాహ్‌గా కూడ సేవలందించిరి. 1989 సం॥లో వారిని మిర్జా ఖుర్షీద్ అహ్‌మద్ గారిని మరో ఇద్దరు అంజుమన్ సభ్యులకు 298సి సెక్షన్ క్రింద దైవ మార్గములో బందీలుగా ఉండే అనుగ్రహమును పొందిరి.

లాహోర్ లో మే 28, 2010తేదిన సంభవించిన సంఘటనలో చాలా మంది అహ్మదీయులు అమరులైరి. ఆ సమయంలో జమాఅత్‌కు ధైర్యంను అందించుటకు అమరుల కుటుంబీకులను కలవడానికి, క్షతగాత్రులను పరామర్శించుటకు అప్పటి నాజిర్ ఆలా పంపిన బృందమునకు మిర్జా గులాం అహ్మద్ గారు అధ్యక్షులుగా ఉండిరి. అమరులను అసుపత్రికి తీసుకవెళుచుండగానే వీరు చేరుకొనిరి. అనంతరం సుమారు రెండు వారాలు వారు లాహోర్‌లోనే గడిపిరి. ఏర్పాట్లను స్వయముగా పర్యవేక్షించిరి. దారుజ్జికర్‌లో వీరు ఒక బృందముగా వెళ్ళిరి. ఎంతో దూరదృష్టత్తో, శ్రమతో అక్కడి బాధ్యతలను నిర్వర్తించిరి. క్షతగాత్రులను పర్యవేక్షించసాగిరి. వెంటనే వారు దారుజ్జికర్‌లో మజ్లిస్ ఆమ్‌లా సమావేశంను ఏర్పాటు చేసి నూతన అమీరును ఎంపిక చేసిరి. ప్రజలలో ఈ దుర్ఘటణ చోటుచేసుకున్న తరువాత మస్జిద్ ఖాళీచేయాలనే ఆలోచనలు కలుగకుండా ఉండుటకు ఆ తరువాత నమాజ్ మఘ్‌రిబ్ మరియు ఇషాలను స్వయముగా వారే చదివించిరి. అసుపత్రిలో

వీరు క్షతగాత్రులను పరామర్శించుటకు వెళ్ళినప్పుడు అక్కడికి అప్పటి గవర్నర్ సల్మాన్ తాసిర్ కూడ చేరుకొని పరామర్శించిరి. మిర్జాగులాం అహ్మదన గారు వారి శ్రద్ధను ఇటువైపు మళ్ళించుచు ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్‌కు వ్యతిరేకముగా విద్వేషపూరిత విషయములను ప్రచారం చేయుచున్నందున ఈ దాడి సంభవించినది. ఒక గవర్నర్ స్థాయిఒ మీరీ విషయము వైపు దృష్టిసారించగలరు. అదే విధముగా రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి జావేద్ మైకేల్ పరామర్శించుటకు వచ్చినప్పుడుకూడ వారు మంత్రిగారితో ఎంతో సాహసముతో ఇట్లనిరి. మీరు పరామర్శించుటకు వచ్చినందుకు మేము కృతజ్ఞతలు తెల్పుచున్నాము. కాని మేము అల్ప సంఖ్యాకులం కాదు. ఎందుకనగా మేము ముస్లింలము. అందుకు గవర్నర్ గారు నేను మానవ హక్కుల రక్షణ మంత్రిని కావున నేను ఈ కోణంలో వచ్చాను. అందుకు మిర్జా గులాం అహ్మద్ గారిట్లనిరి. మీరు మంత్రి వర్గ సమావేశంలో ఈ విషయమును లేవనెత్తవలెను. జమాఅత్‌నకు వ్యతిరేకముగా కొనసాగుచున్న ప్రచారమును ప్రభుత్వం అంతం చేయవలెను. ఇది కేవలం వారికి వారి బాధ్యతలను గుర్తుచేసినట్లుగా సూచించడం జరిగింది. వాస్తవానికి మన దృష్టి ఎల్లప్పుడు అల్లాహ్ వైపే ఉండును. అతడు ఈ పరిస్థితులను మేరుగు పర్చును. ఇన్షాఅల్లాహ్. ఆ తరువాత మే 29 మరియు 30వ తేదిలలో పత్రికా సమావేశము నిర్వహించిరి. జూన్ 2వ తేది ఏక్స్‌ప్రెస్ న్యూజ్ ప్రత్యక్ష ప్రసారం పాయింట్ బ్లాక్‌లో రాత్రి 11గం॥ లనుండి 12 గం॥ వరకు వారు కార్యక్రమములో పాల్గొనిరి. స్విస్ నేషనల్ టి.వి, బి.బి.సి, వాయిస్ ఆఫ్ అమెరికా, సహారా టీ.వి, చానల్ ఫై, దున్యా టి.వి మొదలగు వాటన్నిటికి వారు ఇంటర్వ్యూ ఇచ్చిరి. మేము ముస్లిలము, ముస్లిలము అనే ఈ బిరుదును మా నుండి ఎవరు గుంజుకోలేరని అందులో వారు స్పష్టముగా పేర్కొనిరి. మొత్తానికి ఈ బృందం జూన్ 12 వరకు అక్కడే ఉండి, తిరిగి రబ్వా చేరుకున్నది.

హజ్రత్ నాలుగవ ఖలీఫాగారు తమ ఒక ఖుత్బాలో తమ ఒక దివ్య స్వప్నమును వినిపించిరి. వారిట్లనిరి. నేను నా పనులను పెంచుకోవలెనని ఆలోచించుచుంటిని. ఆ రోజు రాత్రి మియాఁ అహ్మద్‌ను స్వప్నంలో చూసితిని. వారు ఎల్లప్పుడు మంచి సలహాలు ఇచ్చేవారు. హజ్రత్ నాలుగవ ఖలీఫా గారిట్లు అనిరి. తఫ్సీరే సగీర్ చివరలో సూచనలు వ్రాసే బదులు నేను క్రొత్తగా అనువాదం చేయవలెనని వారే సలహా ఇచ్చిరి. అల్ హమ్‌దులిల్లాహ్ అనువాదం పూర్తి చేయు అనుగ్రహం లభించింది. అనేక సమస్యలు అందులో పరిష్కరించబడినవి. మియాఁ అహ్మద్ గారు ఇచ్చిన సలహాను ప్రస్థావించిన స్వప్నము చాలా సుదీర్ఘమైనది. అందులో వారు ఏ విధముగా వివాహం, సంబంధాలను గూర్చి, యువకుల ఉద్యోగాలను గూర్చి ఎలాంటి సూచనలు చేయాలని అనే ప్రస్థావన గలదు. స్వప్నములో మియాఁ అహ్మద్ గారు నాలుగవ ఖలీఫా గారికి ఏ విధముగా సహాయం అందించగలరో తెల్పినారు.

(సేకరణ అల్ ఫజల్ 19-25 జనవరి, 2001, పుట 5, జుమా ప్రసంగం డిసెంబర్ 15, 2000)

ఒక ఉత్తరములో హజ్రత్ నాలుగవ ఖలీఫా గారు వారికి ఇలా వ్రాసిరి. చి॥ అహ్మద్! అస్సలాము అలైకుం . మీ ఇబ్బంది గురించి మీరు వ్రాసిన ఉత్తరము నాకు అందింది. నీ కొరకు వినమ్రత పూర్వక ప్రార్థనలు చేస్తాను. నీ స్వభావములో అల్లాహ్ తాలా సత్యము, పుణ్యమును కలుగజేసెను. ఈ రెండు గుణములు గల వ్యక్తిని అల్లాహ్ తాలా ఏనాడు వృథా చేయడు. అల్లాహ్ తాలా మీకు అనంత ఆధ్యాత్మిక ప్రగతిని నొసంగుగాకా!. మనశ్శాంతితో కూడిన స్వర్గమును ప్రసాదించుగాకా!.

వారి సతీమణి అమ్తుల్ ఖుద్దూస్ గారిట్లు వ్రాసిరి. హజ్రత్ రెండవ ఖలీఫాగారు అనారోగ్యముతో ఉన్నప్పుడు రోజు రాత్రి అక్కడికి వెళ్ళి డ్యూటి ఇచ్చేవారు. ఇదే విధముగా మూడవ ఖలీఫా గారి సమయంలో కూడ ఖిలాఫత్ తో చాల వరకు అనుబంధమును పెంచుకొనిరి. హుజూర్‌కు వారి పట్ల అపార నమ్మకం ఉండేది. 1974వ సం॥లో చాలా కాలము వరకు రాత్రింభవళ్ళు అక్కడే ఉండేవారు. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు కూడ అక్కడే ఉండేవారు. ఇంటికి వెళ్ళుటకు వారికి అనుమతి ఉండేది కాదు.

1973-74వ సంవత్సరములో ప్రత్యేకించి ఆ తరువాత వీరు ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్‌గా కూడ ఉండిరి. ఆ సమయంలో కూడ వీరు హుజూర్‌గారితో కలసి పని చేసేవారు. చాలా కాలం వరకు వీరు ఇంటికి వచ్చేవారు కాదు. ముందు నుండే ఉదయం వెళ్ళినచో రాత్రి 10గం॥లకు తిరిగి వచ్చేవారు. హజ్రత్ మూడవ ఖలీఫా గారు వారిని ఒక గౌరవ బిరుదుతో సత్కరించిరి. ఒక సందర్భములో ఇజ్తిమా నిర్వహించినప్పుడు వీరు మూడవ ఖలీఫా గారితో హుజూర్ ప్రతిజ్ఞ చేయించగలరని సూచించినప్పుడు నీవే చేయించమని అనుమతినిచ్చిరి. అనగా సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యను, అంతేగాకా హుజూర్ ఆదేశించి వారితో ప్రతిజ్ఞ చేయించిరి. హుజూర్ స్వయముగా ఇతర యువకుల వలే నిలబడి ఆ ప్రతిజ్ఞ చేసిరి. హజ్రత్ నాలుగవ ఖలీఫాగారు ఇట్లనిరి. వీరు ఇరువురు ఎంతో వినమ్రత కల్గినవారు, ఖిలాఫత్ అభిమానం గలవారనే విషయంను మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు పరమ పదించినప్పుడు నేను ప్రస్తావించాను. ఈ విషయాన్ని వారు నాకు వ్రాసిరి. కాని అంతకు ముందుగానే వారు నాకు సంభాషణ పూర్వకముగా తెలియజేసిరి. ఆ సమయంలో వారికి ఈ విషయం సిగ్గుగా అనిపించినది అందుకే వారు అందులో తమ పేరును వ్రాసుకోలేదు. అందుకే నేను కూడ ఈ విషయాన్ని జుమాలో ప్రస్తావించలేదు. కేవలం మిర్జా ఖుర్షీద్ అహ్మద్‌గారిని గూర్చియే ప్రస్తావించాను. వాస్తవానికి వీరు ఇరువురు చాలా వినమ్రులు, ఖిలాఫత్ చాలా అభిమానం కలవారని నాలుగవ ఖలీఫా గారు మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు మరియు మిర్జా గులాం అహ్మద్ గార్లను గూర్చియే తెల్పిరి. ఒకసారి హుజూర్ వంగరం ఎక్కడో పడిపోయినప్పుడు వెదుకుటకు వీరినే పిలిపించిరి. ఆ తరువాత అహ్మద్, ఖుర్షీద్ వీరిద్దరు నీ విశ్వసనీయులు, ప్రతి ఖిలాఫత్‌కు విశ్వసనీయులని హజ్రత్ నాలుగవ ఖలీఫా పేర్కొనిరి.

మరల వారి సతీమణి ఇట్లు తెల్పిరి. రాత్రి వేళ చదువే నవాఫిల్‌లో ఎంతగా దు:ఖించేవారనగా ఇల్లు దద్దరిల్లేది. అందులో వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొరకు వర్తమాన ఖలీఫాల కొరకు, జమాఅత్ కొరకు, తల్లిదండ్రుల కొరకు, సోదరులు, సోదరీమణుల కొరకు, భార్య పిల్లల కొరకు, బంధుమిత్రుల కొరకు దుఆలు చేసేవారు. ఫాతిహా సూక్తులను తమ నవాఫిల్‌లో అనేకసార్లు చదివేవారు. తల్లిదండ్రులు, సోదర సోదరీమణుల పట్ల ఎంతో అభిమానం ఉండేది. కాని ఎక్కడ అన్యాయం జరుగేదికాదు. తమ శ్రీమతిని కుటుంబీకులతో గౌరవింప జేసేవారు. కుటుంబీకులతో తమ శ్రీమతికి అనుబంధమును పెంచెను. అనగా ఇరు బందుత్వాలలో ఒక సమతూకాన్ని నిలబెట్టుకొచ్చిరి. ఎంత చిన్న కానుకను ఎవరు ఇచ్చిన కూడ వారికి ఎంతో కృతజ్ఞతలు తెలుపేవారు. ఏదైనా తిరిగి వారికి కానుకగా ఇచ్చేవారు, లేదా ఇంటికి వెళ్ళి ఉత్తరం ద్వారా కృతజ్ఞతలు తెలుపేవారు. వీరి మరొక విశిష్టత ఏమిటనగా, వారికి అప్పగించబడిన పనిని పూర్తి చేసే అంతవరకు శాంతితో కూర్చునేవారు కాదు. విద్య అపూర్వం, జ్ఞాపక శక్తి అమోఘం. ఏ విషయాన్ని అయినా లేదా ఏ బందుత్వాన్ని అయినా వారిని అడిగినచో వారికి గుర్తుండేది. మరల వారి శ్రీమతి ఇలా తెల్పిరి. నాకు సందర్శనలు అంటే చాలా ఇష్టం. పరిస్థితులు ఎలా ఉన్నా, వారి ఆరోగ్యం ఎలా ఉన్నా సందర్శనలకు తీసుకవెళ్లేవారు. తమ శ్రీమతి కోరికను తీర్చేవారు. వారి శ్రీమతి, మా చెల్లెలు మరల ఇలా వ్రాసిరి. అబ్దుర్రహ్మాన్ గారి శ్రీమతి ఇలా తెల్పినది. ఒక రోజు అబ్దుర్రహ్మాన్ గారు స్వప్నములో ఇలా చూసిరి. వారి తల్లిగారి ఇంటి ముందు రెండు గులాబి మొక్కలు చాలా వేగంగా పెరుగుచున్నవి. వాటికి చాలా అందమైన పూలు పూసాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ స్వప్నము పూర్తి గావించబడింది. మరల వారి శ్రీమతి ఇలా వ్రాసిరి. వచ్చిన ప్రతి ఆదాయం నుండి ముందుగా చందా చెల్లించి ఆ తరువాత ఖర్చు చేసేవారు. వారి శ్రీమతి కూడ మా తండ్రి గారి నుండి లేదా తల్లి గారి నుండి ఏ విధమైన ఆస్తి లభించినను ముందుగా చందా వసియ్యత్ చెల్లించేవారు, ఆ తరువాత హిస్స జాయేదాద్‌కు చెందిన

చందా చెల్లించేవారు. ఆ తరువాత నేను చందా చెల్లించానని నాకు తెలిపేవారు. ఈ విధముగా వారు తమ చందాలను పూర్తిగా చెల్లించిరి. ఎవరిపై ఎలాంటి భారంను వేయలేదు. ఆ తరువాత కుమారుడు, కుమార్తెలకు కూడ గృహాలు నిర్మించి ఇచ్చిరి. వారి వసియ్యత్‌ను కూడ వీరే చెల్లించిరి.

ఇద్దరు సోదరులు ఎల్లప్పుడు కలిసే ఉండేవారని చాలా మంది నాకు వ్రాసారు. నేను కూడ చూస్తుండేవాడిని. మా సోదరి ఇట్లు వ్రాసిరి. మిర్జా దావూద్ అహ్మద్ గారి సతీమణి ఇట్లనేవారు. అహ్మద్ మరియు ఖుర్షీద్ ఇద్దరు సోదరులు కలసి ఎక్కడైనా వెళ్ళుచున్నట్లు చూసినచో ఏదో ఒక జమాఅత్‌లో సమస్య ఎదురైనదని నేను భావించేదానిని. ఏ ఆందోళనలోనైన ఎంతో ధైర్యముగా, వివేకముగా పని చేసేవారు. ఖిలాఫత్ పట్ల విధేయులై ఉండేవారు. జల్సా కోసం ఇక్కడికి వచ్చిరి. చాలా బలహీనులైపోయారు. కర్రతో సహాయము తీసుకోమని నేను సూచించగా, ఇప్పుడు ఆదేశమందినందున ఇక ఆలస్యం చేయకూడదని వెంటనే వెళ్ళి చేతి కర్ర తీసుకొనిరి.

నాజిర్లు జమాఅత్‌లను సందర్శించుటకు ప్రతి ఇంటికి వెళ్ళి నా సలాం అందించగలరని కొన్ని సంవత్సరాల క్రితం నేను తెలిపి ఉంటిని. వారి భాగంలో సింద్ ప్రాంతము వచ్చింది. వారి శ్రీమతి ఇలా తెల్పిరి. వారు సందర్శన తరువాత ఇంటికి వచ్చినప్పుడు కుంటుకుట్టు వచ్చిరి. నేను వారిని కారణమడుగగా ఒక ఇంటి వద్ద మెట్లపై నుండి పడిపోయానని, ఫజ్లే ఉమర్ ఆసుపత్రిలో చూపించగా కాలి చిటుకన వ్రేలి ఎముక విరిగినదని, అదే విధముగా మరొక కాలి మోకాలి చిప్ప ఫ్రాక్చర్ అయిందని తెలిసిందని తెల్పిరి. అందుకు నేను మీకు బాధ కలుగలేదా? అని అడుగగా, బాధ కలిగేది. కాని హుజూర్ గారి సలాం ప్రతి ఇంటికి అందించవలసి ఉన్నందున ఈ 11 రోజులు నాకు ఎలాంటి బాధ యొక్క భావన తెలియరాలేదని, అందుకే నేను నా పనిని పూర్తి చేసుకొని వచ్చానని సమాధానం ఇచ్చిరి. వీరి పెద్ద కుమారుడు ఇలా తెలుపెను. హజ్రత్ నాలుగవ ఖలీఫా వలస వెళ్ళిన తరువాత జుమా ప్రసంగపు ఆడియో మొదటి క్యాసెట్ వీరి వద్దకే వచ్చేది. ఎంతో ప్రత్యేక శ్రద్ధతో అందరిని ఏకం చేసి జుమా ప్రసంగం వినిపించేవారు. కుటుంబసభ్యులందరు జుమా ప్రసంగమును ఆలకించారని తెలుసుకున్న తరువాత శాంతించేవారు. ఎం.టి.ఏ వచ్చిన తరువాత కూడ జుమా ప్రసంగమును ఆలకించుటకు ప్రత్యేక శ్రద్ధ కనబర్చేవారు. ఈ జుమా ప్రసంగమును కుటుంబసభ్యులలో ఎంత మంది విన్నారు అని వాకాబు చేసేవారు. పని మనుషులు లేదా బైటి వ్యక్తులకు కూడ జుమా ప్రసంగం వినుటకు ప్రత్యే ఏర్పాట్లు చేసేవారు. మొత్తానికి మైకులనే ఏర్పాటు చేయవచ్చు లేదా ఒక టి.వినే కొని ఇవ్వవచ్చును. వీరు లాహోర్‌కు వెళ్ళినప్పుడు ఎదురయ్యిన సంఘటనను గూర్చి వీరి కుమారుడు ఇలా వ్రాసెను. రాత్రి మ్యూ ఆసుపత్రికి చేరుకున్నచో అక్కడ అధిక సంఖ్యలో గుంపు గుంపులుగా ప్రోగై ఉన్నారు. ఆంబులేన్స్ వారు చాలా అధికముగా డబ్బులు అడుగుచుండిరి. అప్పుడు వారు ఎలుగెత్తి ఏర్పాట్లన్నియు సదర్ అంజుమన్ అహ్మదియ్య చేయును. అందరి సమాధి రబ్వాలోనే చేయబడును. కావున అందరి జనాజలను రబ్వాకు తీసుకవెళ్ళడం జరుగుతుంది. ఒకవేళ ఎవరైన తమ స్వగ్రామాలకు తీసుకవెళ్ళదలచినచో వారికి అనుమతి గలదు. అందువలన మీరు నిశ్చింతముగా ఉండగలరని చాటిరి. మొత్తానికి వారి ప్రకటన ద్వారా అందరికి ఉపశమనం లభించింది. ప్రతి క్షతగ్రాతున్ని ఇంటికి వెళ్లిరి. అమరుని ఇంటికి వెళ్ళిరి. వారి గృహాలలో భోజన సౌకర్యాలను కూడ ఏర్పాటు చేసిరి. ఒకవేళ ఎవరైన ఆర్జించేవారు లేనిచో వారికి కూడ జీవనోపాదికి తగిన ఏర్పాట్లు చేసిరి. ఆ సమయంలో కొందరు వారిని అనుసరిస్తున్నట్లు వార్తలు కూడ వచ్చాయి. వారి ప్రాణాలకు హాని కలదని నిఘా వర్గాలు తెలిపాయి. అందుకని వారిని అక్కడి నుండి వెనుకకు తీసుకరావడం జరిగింది. కాని 28 మే నాటి తరువాత జుమా రోజు మరల వారు దారుజ్జికర్ చేరుకొనిరి. స్వయముగా వారే జుమా నమాజ్ చదివించిరి. తద్వారా జమాఅత్ సభ్యులకు కూడ కొంత ధైర్యం చేకూరెను. నిస్సహాయులకు కూడ చాలా వరకు సహాయం అందించేవారు. తమ గత మిత్రులను కూడ వారు చాలా సంతోషముగా చూసేవారు. వారి తోటి విద్యార్థి ఒకరు విద్యను పూర్తి చేయనందున తరువాత వారు వారికి రంగులు వేసే పనిని కల్పించెను. వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. వారు మరణించిన తరువాత వారి పిల్లల విషయంలో కూడ శ్రద్ధ చూపిరి. 1989 వీరు అదుపులోకి తీసుకొనుటకు గల కారణం ఖుద్దాముల్ అహ్మదియ్య వార్షిక బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు నాజిర్ ఉమూరే ఆమాగా బాధ్యతలు చేపట్టిరి. ఆ సమయంలో వారు రబ్వా నుండి ఇంతర ప్రాంతాలకు పర్యటనకు వెళ్ళిరి. వీరు వారి ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టుచుండిరి. న్యాయమూర్తి వీరిని పిలిపించి, సమావేశంను నిలిపివేయమని ఆదేశించెను. అందుకు వీరు మీరు సమావేశం ఏర్పాటు చేసుకొనుటకు వ్రాతపూర్వక అనుమతి నిచ్చారు. కావున ఇప్పుడు నిలిపివేయమని కూడ వ్రాత పూర్వక ఆదేశాలు ఇవ్వండి, మేము నిలిపివేస్తామని వీరు తెల్పిరి. అందుకు న్యాయమూర్తి మేము వ్రాత పూర్వకముగా ఇవ్వలేము, నోటి ద్వారా ఇస్తున్నామని తెల్పిరి. అందుకు నోటి వాక్కు ద్వారా మీరు ఆదేశాలు ఇచ్చినచో మేము నిలిపివేయమని తెలిపి వచ్చిరి. మొత్తానికి సాయంత్రం వరకు మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు కూడ చేరుకున్నారు. వారిని కూడ న్యాయమూర్తి పిలిపించి నిలుపమని ఆదేశించగా వారు కూడ పై విధముగానే సమాధానం ఇచ్చిరి. అందుకోసం వారు నేను ముందుగా తెల్పినట్లు కొన్ని రోజులు జైలులో గడిపారు. వీరి కుమార్తె ఒకరు ఇలా తెల్పిరి. మా తండ్రిగారు ఖిలాఫత్‌తో పటిష్ట అనుబంధమును కల్గిఉండుటకు తమ శాయశక్తుల ప్రయత్నించిరి. మమ్ము కూడ తమ వంతు శాయ శక్తుల ప్రయత్నించమని బోధించేవారు. మరల వారిట్లు వ్రాసిరి. ఒకసారి మా తండ్రిగారు ఎంతో బాధతో దుఆ చేయమని నాకు సూచించిరి. అలా కొన్ని రోజుల వరకు సూచిస్తూనే ఉండిరి. సమస్య ఏమిటో తెలియదు. కాని ఖలీఫా నుండి ఏదో విషయంలో కొంచం కోపగించుకున్నట్లు తెలిసింది. అందువలనే తండ్రిగారు నమాజ్‌లలో ఆవేదనతో దుఆలు చేయసాగిరి. తద్వారా నా మదిలో కూడ ఆ విషయం నిలిచిపోయింది. తరువాత నేను కూడ ఆవేదనతో కూడిన దుఆలు చేయుటను అలవర్చుకున్నాను.

హజ్రత్ నాలుగవ ఖలీఫాగారి రబ్వా నుండి లండన్‌కు ప్రయాణం చేయు సమయంలో వీరి తల్లిగారు సాహెబ్జాది నసీర భేగం గారు తీవ్ర అనారోగ్యమునకు గురి అయ్యారు. పరిస్థితులు చేయుదాటి వెళ్ళుచుండెను. హుజూర్ గారు ప్రయాణం చేయు రాత్రియే వీరి తల్లిగారికి చివరి రాత్రిగా

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

అనిపించుచుండెను. అయినా కూడ వీరు అక్కడి జమాఅత్ వ్యవహారాలను చక్కబెట్టులోనే నిమగ్నమై ఉన్నారు. అందువలన వారి తల్లిగారి గది వరకు వెళ్ళకుండా తమకు అప్పగించిన బాధ్యతలలోనే నిమగ్నమై పోయారు.

అదే విధముగా నా ఖిలాఫత్ కాలంలో కూడ వారు ఎంతో వినమ్రతను, విధేయతను కనబర్చుచుండిరి. ఒకసారి వీరి కుమారుడు ఒకరు ప్రశ్నించగా ఖిలాఫత్ శుభములు అల్లాహ్ తాలా ఏ విధముగా ఐదవ ఖలీఫా గారి కాలంలో ప్రదర్శిస్తున్నాడో మీకు కనిపించడం లేదా అని మందలించిరి. వీరి మరొక కుమారుడు ఇలా వ్రాసిరి. మమ్ము నమాజ్ కొరకు మేల్కొపేవారు. సాధరణముగా ఈ విషయంలో కఠినత్వమును ప్రదర్శించినను చివరి రోజులలో మాత్రం ఎంతో అభిమానంను ప్రదర్శించిరి. వీరికి ఖలీఫా నుండి ఏ లేఖ వచ్చిన దాని ప్రతులను, ఫైలును తయారు చేయించి వాటిని వారి కుమారులకు ఇచ్చేవారు. ఇవి మా జీవిత కాలపు ప్రామాణికములు, మీరు వీటిని జాగ్రతగా పాటించండి అని వారికి నచ్చజెప్పిరి.


మిర్జా అనస్ అహ్మద్ గారు ఈ విధముగా తెల్పిరి. వారు ప్రాణం వీడుచున్న సమయంలో నేను ఒక స్వప్నమును చూసాను. సోదరులు ఖుర్షీద్ అహ్మద్ మరియు మిర్జా అహ్మద్ లు అల్లాహ్ తాలా సన్నిధికి చేరుకున్నారు. ఆపై వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంలతో వారి కలుస్తున్నారు. ఆ సమయంలో నా మనస్సులో కూడ అల్లాహ్ తాలా నన్ను కూడ ఈ విధముగానే వారితో కలిపించుమని కోరిక కల్గింది. అందుకని నేను కూడ ఈ విధముగానే దుఆ చేశాను. ఓ అల్లాహ్! నీవు నన్ను కూడ నీ సన్నిధికి తీసుకవెళ్లుము. అందుకు అల్లాహ్ తాలా నీవు ముందుకు వెళ్లుమని సమాధానం ఇచ్చెను. మరల వారిట్లనిరి. మియాం అహ్మద్‌తో నాకు చాల కాలంగా స్నేహబంధము గలదు. ఒకరముగా చూసినచో మేము సమవయస్కులం. వారి సత్కార్యములను చూసినచో నాకు సిగ్గువేసేది. అల్లాహ్ తాలా నాకు కూడ ఇలాంటి అవకాశంను కల్పించమని కోరుకునేవాడిని. ఏదేని విషయంలో నేను వారితో భేదాభిప్రాయమును కల్గినచో దానిని దూరం చేసుకొనుటకు ముందుగా వారే నా వద్దకు వచ్చేవారు. మరల వారు వీరి నమాజ్‌ల స్థితిగతులను గూర్చి ఈ విధముగా వ్రాసిరి. వారు ఎంతో వినమ్రతతో నమాజ్ సల్పేవారు. ఆ వినమ్రతను చూసి నేను అసూయ చెందేవాడిని. ఎంతో జ్ఞాపకశక్తి గలవారు, బాధ్యతాయుతులు. ఐదు పూటల నమాజ్‌ల కోసం మస్జిద్‌కు వెళ్ళడం, పేదవారికి సహాయ పడడం, వారికి చేయతనివ్వడం దైవ మార్గములో తమ శక్తులను ఖర్చు చేయడం వంటి భాగ్యమును వారు పొందిరి.

చౌద్రి హమీదుల్లాహ్ గారు కూడ ఈ విషయాలనే వ్రాసారు. ఎంతో వివేకవంతులు. మంచి సలహాలు ఇచ్చేవారు. అనేక సందర్భాలలో ఏర్పాటు చేసిన సలహా సంఘాల సమావేశాలలో వారి నిర్ణయమే తుది నిర్ణయముగా స్వీకరించబడేది. జమాఅత్ లెటరేచర్స్ మరియు చరిత్రను గూర్చిన అనేక విషయాలను గూర్చిన అవగాహన వారికి ఉండేది. అవకాశం లభించిన ప్రతిసారి జమాఅత్ సేవలో ముందుండేవారు. 74నాటి గొడవలలో చాలా కాలం పాటు హజ్రత్ మూడవ ఖలీఫాగారికి సహాయకులుగా ఉండేవారు. హజ్రత్ మూడవ ఖలీఫాగారు పర్యటనలో ఉన్నచో వీరు కూడ పర్యటనకి వెళ్ళేవారు. ఒకసారి మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య ప్రతినిధిగా వీరు కూడ హుజూర్ గారితో పర్యటించిరి.

ఖాదియాన్‌కు చెందిన సేవకుడు అక్రం గారు ఇలా వ్రాసిరి. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారి మరణంపై నేను వారికి సానుభూతితో కూడిన లేఖ వ్రాయగా వారు నాకు ఎంతో ఆప్యాయతతో కూడిన సమాధానంను ఇలా వ్రాసిరి. నా కోసం మీరు ఖాదియాన్‌లో కూడ దుఆ చేయగలరు, ఇతర సేవకులకు కూడ దుఆ చేయమని తెలుపగలరు. ఎందుకనగా మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారి మరణం తరువాత నేను ఒంటరిగా భావించుకోసాగాను. అల్లాహ్ తాలా నాకు ఈ నూతన బాధ్యతలను పూర్తి హక్కులతో నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!. ఈ విధముగా దుఆ చేయగలరని సూచించిరి. ఖాదియాన్ ప్రయాణం చేసినచో వీరు ప్రతి ఒక్క దర్వేష్ ఇంటికి వెళ్ళేవారు. అక్కడి భర్తలను కోల్పోయిన దర్వేషుల భార్యలకు, నిస్సహాయులకు సహాయం అందించేవారు. ఖాదియాన్‌లోని పవిత్ర స్థలాలను గూర్చిన అవగాహన వారికి చాలా ఉండేది. అక్రం గారే మరల ఇలా వ్రాసిరి. ఖాదియాన్‌కు వచ్చినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎక్కడ నిలుచుండి దుఆ చేసేవారో అక్కడే నిలబడి వీరు కూడ దుఆ చేసేవారు. మీరు ఇంతటి పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఉంటున్నందుకు అదృష్టవంతులని పదే పదే వారు సూచించేవారు. అందుకే మీరు చాలా దుఆలు చేయగలరు. ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్‌గా వీరు చాలా సేవలు అందించారు. అన్ని ప్రాంతాల యువకుల వరకు వీరు చేరుకొనిరి. ముభష్షిర్ గోందాల్ గారిట్లు వ్రాసిరి. ఒకసారి వారు సింద్ ప్రాంతములో పర్యటించవలసి ఉండెను. కాని కొన్ని ప్రాంతాలలో వాహనాలు వెళ్ళలేకుండెను. కారు కూడ వెళ్ళలేని పరిస్థితి. అలాంటి సమయంలో అడవులలో వీరు కాలి నడకన వెళ్ళి యువకులను కలిసేవారు. ఫలితముగా యువకులు చాలా వరకు ప్రభావితులైనారు. నేటికి వారు వీరిని గుర్తుచేసుకుంటారు.

అదే విధముగా ఇస్ఫంద్ యార్ మునీర్ చరిత్ర భాగపు ఇంచార్జ్ గారు ఈ విధముగా వ్రాసిరి. అహ్మదియ్య చరిత్ర సేకరించుటలో వీరు ఎంతో ప్రయోజకులు. ముషావరతి కమిటి సభ్యులు. ఎంతో కూలంకుశంగా చరిత్ర పుటలను అధ్యాయణం చేసేవారు. ఎంతో విలువైన, ప్రయోజనమైన సూచనలు చేసేవారు. మర్గదర్శనం కూడ చేసేవారు. జమాఅత్ చరిత్రకు చెందిన విషయాలను, భాగాల వాస్తవికతను గూర్చిన పూర్తి అవగాహన వారికి ఉండేది. మరల ముహమ్మదీన్ నాజ్ గారు ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ తాలిముల్ ఖుర్‌ఆన్ ఇలా వ్రాసిరి. వీరికి నాజిరే ఆలా బాధ్యతలు అప్పటించిన తరువాత నేను వారి గదిలోకి వెళ్ళితిని. వీరు నజారత్ ఉల్యా యొక్క కుర్చిలో కుర్చోని ఉండిరి. వారి కన్నులు కన్నీరుతో కారుచుండెను. దుఆలలో నిమగ్నమైన వారి ముఖం. ధ్యానంలో నిమగ్నమైన స్థితి. ఎంతో వినయముగా వారు కూడ నన్ను దుఆ చేయగలరని తెలిపిరి.

జాయిద్ ఖురేషి గారు ఈ విధముగా తెల్పిరి. వీరు ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్‌గా ఉన్నప్పుడు లాహోర్‌కు చెందిన ఖాయిద్ గారు ఒక పనిపై నన్ను వీరి వద్దకు పంపిరి. నేను వీరిని కలుసుకోవడం కోసం అయివానే మహమూద్‌లోకి ప్రవేశించాను. కాగితాలను వీరికి అప్పగించాను. వేసవి కాలం, మిట్ట మధ్యాహ్నం. కాగితాలను తీసుకున్న తరువాత వీరు నన్ను భోజనం చేశావా ? అని అడిగిరి. అందుకు నేను పని పూర్తి చేసుకున్న తరువాత దారుజ్జియాఫత్‌కు వెళ్ళి భోజనం చేస్తానని సమాధానం ఇచ్చాను. అందకు వీరు పర్వాలేదు నాతో రమ్ము, కొన్ని క్షణాలు ఇక్కడ కూర్చొనుము,





ఏర్పాట్లు పూర్తి అయితాయి. బహుశా అయివానే మహమూద్‌లోనే ఏర్పాట్లు చేస్తున్నారని నేను భావించాను. కొంత సమయం తరువాత బయటకు వచ్చాము. సైకిల్ తీసి నా వెనుకాలే కూర్చొనుము అని అనిరి. నేను దారుజ్జియాఫత్‌కు వెళ్ళుతాను అని నేను వారితో దారి మధ్యలో అన్నాను. అందుకు వారు పర్వాలేదు కూర్చొనుము అని అనిరి. మండుటెండలో సైకిల్‌పై వారు తమ ఇంటికి తీసుకవెళ్ళిరి. తమ ఇంట్లో భోజనం చేయించారు. ఆ తరువాత నన్ను పంపిరి. వారు ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్‌గా ఉన్నంత కాలం యువకులందరితో ఈ విధముగానే అనుబంధమును కొనసాగించేవారు.

అదే విధముగా ఇలాంటి ఎన్నో విధానాలను మేము వారి వద్దనే నేర్చుకున్నామని అనేకులు తమ ఉత్తరాలలో వ్రాసిరి. డాక్టర్ సుల్తాన్ ముభష్షిర్ గారు ఇలా వ్రాసిరి. ఎన్నో పని విధానాలను, పద్దతులను మేము వారి వద్ద నేర్చుకున్నాము. వారు ఎంతో సూక్ష్మముగా ఆలోచించి పని చేసేవారు. డాక్టర్ సుల్తాన్ ముభష్షిర్ గారు ఇలా వ్రాసిరి. 84వ సంవత్సరములో ఆర్డినన్స్ జారి అయిన సమయంలో న్యాం కోసం న్యాయస్థానములో అప్పీలు చేయు బాధ్యతలు మియాఁ సాహేబ్‌గారికే ఇవ్వడం జరిగింది. ఒకసారి అనుకోకుండా మియాఁ అహ్మద్ గారు నేను బ్యాట్‌మెంటన్ ఆడుకునే అయివానే మహమూద్ ప్రాంగణంలోకి స్వయముగా వచ్చిరి. లాహెూర్ కోర్టుకు కొన్ని పుస్తకాలు అవసరం ఉన్నాయి అవి ఇక్కడి లైబ్రేరిలోనే గలవని కావున వాటిని ఇక్కడి నుండి తీసుకవెళ్ళాళి అని తెల్పిరి. వారికి ఈ బాధ్యతను అప్పగించిరి. వారికి కావలసిన పుస్తకాలను గూర్చి లాహెూర్ నుండి ఫోన్ ద్వారా రబ్వాలోకు సమాచారం అందించడం జరుగుతుంది. వాటిని ఎంతో జాగ్రతగా లైబ్రేరి కర్మచారులతో కలసి వెదికి వాటిని లాహెూర్‌కు తీసుకవెళ్ళేవారు. అంతేగాని వారు కేవలం తీసుకవెళ్ళుమని ఆదేశించేవారు కాదు. వారే స్వయముగా కూర్చొని పని చేసేవారు. పేదవారికి, భర్తలను కోల్పొయిన మహిళలకు సహాయం చేసేవారు. మరల డాక్టర్ గారు ఇలా తెల్పిరి. ఈ రోజే రబ్వాకు చెందిన బుష్రా సాహేబా అనే ఒక మహిళ మా ఆసుపత్రికి వద్దకు వచ్చినది. ఆమే మదుమేహం మరియు రక్తపోటు గల అనారోగ్యురాలు. వారి రిపోర్ట్‌ను చూసి దేవుని దయ వలన మీ స్థాయి సాధారణతకు వచ్చిందని తెలిపాను. ఇది విని వారు ఏడ్వసాగిరి. నేను ఆశ్చర్యముతో వారివైపు చూడగా వారు చిన్నపాటి గొంతుతోఇలా అనిరి. నిజమే డాక్టర్ గారు. నా మదుమేహం తగ్గినపోంది. కాని నాకు ఉచితంగా వైద్యం చేయించే ఇద్దరు వ్యక్తులు మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు, మిర్జా గులాం అహ్మద్ గారు ఇరువురు ఈ లోకం నుండి వెళ్ళిపోయారు. అందుకు దేవుని దయ వలన జమాఅత్ వ్యవస్థ ద్వారా మీ వైద్యం కూడ ఇకపై పూర్తిగా ఉచితంగానే కొనసాగునని భరోసా కల్పించాను. కాని ఆమే మాత్రం చాలా గుర్తుచేసుకుంటూ రోదించసాగింది.

మరల ఇమాం మస్జిద్ ఫజల్ లండన్ అతాఉల్ ముజీబ్ రాషిద్ గారు ఈ విధముగా తెల్పిరి. 1973వ సంవత్సరం చివరిలో హజ్రత్ మూడవ ఖలీఫా గారు మజ్లిస్ షూరా తరువాత నన్ను ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్‌గా నియమించినప్పుడు మిర్జా గులాం అహ్మద్ గారు ఆ సమయంలో నాయబ్ సదర్‌గా నియమించబడ్డారు. నేను కూడ నా కర్యవర్గంలో వారి విశేష అనుభవంను దృష్టియందుంచుకొని నాయబ్ సదర్‌గా చేర్చుకుంటిని. వాస్తవానికి మిర్జా గులాం అహ్మద్ గారు వయస్సు పరంగా, విజ్ఞానం పరంగా, అనుభవరీత్య నాకన్న చాలా పెద్దవారు. అయినా కూడ వారిని నాయబ్ సదర్‌గా నియమించినప్పుడు అతావుల్ ముజీబ్ గారు ఇలా తెల్పిరి. వీరు ఎంతో వినమ్రతతో అన్ని పనులలో సహకరించేవారు. ఏ విషయంలో కూడ వారు నా కన్న పెద్ద వారు అనే ఆలోచనలు కలుగకుండా నడుచుకున్నారు.

మరొకరు షాహిద్ అబ్బాస్ గారు ఈ విధముగా తెల్పిరి. వీరు మలేషియా నుండి వ్రాస్తున్నారు. 2005లో నే బైఅత్ చేశాను. కేంద్ర కార్యాలయాలను సందర్శించుటకు వెళ్ళాను. కార్యాలయమునకు మిర్జా గులాం అహ్మద్ గారు వచ్చుచుండిరి. నాతో ఉన్న ముఅల్లిమ్ గారు వీరు వర్తమాన ఖలీఫా గారి సమీప బంధువులని నాకు పరిచయం చేసిరి. వారిని దుఆ చేయమని కోరండి అని కూడ సూచించెను. మరల వారిట్లనిరి. నేను వారిని కలుస్తూ, నేను షియా వర్గము నుండి జమాఅత్‌లో చేరినాను. నా కోసం దుఆ చేయండి అని విన్నవించుకున్నాను. వీరు నన్ను ఆలింగనం చేసుకొనిరి. నా చేతిని గట్టిగా పట్టుకొనిరి. నేనే స్వయముగా దుఆ కోసం విన్నవించుకునే ఒక మహానుభావుడిని నీకు పరిచయం చేయుదునా? అని అడిగిరి. అందుకు నేను వారు ఎవరని ప్రశ్నించితిని. అందుకు వారు వర్తమాన ఖలీఫా అని సమాధానం ఇచ్చిరి. ఖలీఫా కు దుఆ చేయమని ఉత్తరము వ్రాయుము. ఈ నూతన అహ్మదీయులు మరల ఇట్లు తెల్పిరి. నేను వారి కళ్ళలో ఖలీఫా పట్ల గల ప్రేమాభిమానాలను చూసి ఆశ్చర్యపోయాను. ఆ క్షణాలు నేటికి నా కన్నుల ముందు కదులాడుచున్నాయి.

అంజుమ్ పర్వేజ్ గారు ఇక్కడి అరబి డెస్క్ మురబ్బి. వారు ఇలా వ్రాసిరి. చౌద్రి ముహమ్మద్ అలి నాకు ఇలా వినిపించిరి. వేసవి కాలంలో ఒకరోజు మిట్ట మధ్యాహ్నం మియాఁ అహ్మద్ గారు సైకిల్‌పై రంగులు వేసే ఒక వ్యక్తికోసం వెదుకుచున్నారు. ఇంత ఎండలో ఎవరిని వెదుకుచున్నారని ముహమ్మద్ అలి గారు వారిని అడిగిరి. ఆ వ్యక్తికి నేను పోరపాటున తప్పుడు హెూమియోపతి మందును ఇచ్చాను. నేను అతనికోసం వెదుకుచున్నాను అని సమాధానం ఇచ్చిరి. అతడు ఆ మందును తినకముందే సరైనా మందును ఇవ్వాలని ఎదురుచూస్తున్నాను. అందుకే స్వయముగా నేనే ఆ వ్యక్తిని వెదికి అతనికి మందు అందించాలని ప్రయత్నిస్తున్నానని సమాధానం ఇచ్చిరి.

అదే విధముగా ఏ బాధ్యతను వారికి అప్పగించిన, ఎన్ని చోట్ల వారికి బాధ్యతలు అప్పగించిన వారు అన్నింటిని ఎంతో ఉన్నతముగా ఆచరించిరి. ప్రజలు అనేక విషయాలను గూర్చి వ్రాసిరి. అదే విధముగా వారితో కార్యలయములో పని చేసేవారు కూడ వారు ఎంతో మృదు స్వభావికులని, ప్రేమాభిమానాలను చూపించేవారని వ్రాసారు. దు:ఖములో , కష్టాలలో ఉన్నవారిని వారు సాధ్యమైనంత వరకు ఆదుకునేవారు. వారి కష్టాలను దూరం చేయుటకు ప్రయత్నించేవారు. ఎంతో వివేక వంతులు. సమస్యను పరిష్కరించుటలో దిట్ట. సమస్యను అర్థం చేసుకోవడంలో ఎంతో చాకచక్యం గలవారు. ఈ నేర్పు అల్లాహ్ తాలా వారికి ఇచ్చిన బహుమానం. నేను ముందుగా తెల్పినట్లుగా వెంటనే పని ప్రారంభించి విజయవంతముగా ముగించే అలవాటు గలవారు.

అదే విధముగా ఒకసారి కొందరు యువకులు కార్యాలయానికి వచ్చారు. ఇది వారి మరణంనకు కొన్ని రోజుల ముందు జరిగిన సంఘటణ. మర్కజ్ రక్షణ కోసం నియమించిన కొందరు వీరితో దురుసుగా వ్యవహరించారు. బహుశా కఠినముగా వ్యవహరించి ఉండవచ్చును లేదా కొట్టుకొని ఉండవచ్చును. వారిలో కొందరికి ఎక్కువ గాయాలైనాయి. కావున వారు పిర్యాధు చేయుటకు వచ్చిరి. అందుకు వీరు వెంటనే వారితో మీరు ముందుగా ఆసుపత్రికి వెళ్ళి గాయాలను చూపించారా? అని అడిగిరి. వారు లేదని సమాధానం ఇచ్చిరి. మరల వారు ముందుగా మీరు వెళ్ళి వైద్యం

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

చేయించుకొండి. ఈ రోజు కార్యాలయమునకు సెలువు. కార్యాలయం తెరుచుకోగానే నేను వ్యవహారమునంత చూసెదను. ఎవరు తప్పు చేసినను వారు ఎంతటి వారైనను శిక్షపడునట్లు చేయుదును. వెంటనే వారు వ్యవహారమును ప్రారంభించిరి. ఆ తరువాత వారిని వైద్యం చేయించుకొమ్మని ఆసుపత్రికి పంపిరి.

దివాన్ కార్యాలయంలో ఎక్బాల్ గారు ఉన్నారు. వీరు ఇలా తెల్పిరి. మియాం సాహెబ్ గారిని నాజిర్ దీవాన్‌గా నియమించినప్పుడు వీరి కార్యాలయంలో తక్కువ ఉద్యోగులు ఉండేవారు. కేవలం ఇద్దరు క్లర్క్‌లు ఉండేవారు. ఒక సహాయకుడు ఉండేవారు.పని ఎక్కువగా ఉన్నప్పుడు మియాం అహ్మద్ గారు మాతో పాటు కూర్చొని పని చేసేవారు. ఉత్తరములు వచ్చిన విషయమును తేదిలను, సమాధానలకు చెందిన విషయాలను గూర్చి రిజిష్టర్ పొందుపర్చడంలో మాకు సహకరించేవారు.

రియాజ్ ముహమ్మద్ బాజ్వా గారు విశ్రాంత మురబ్బి గారు ఇలా వ్రాసిరి. ఒకరోజు నేను కార్యాలయంలో కూర్చోని పని చేస్తుండగా ఒక్కసారిగా మియాం గట్టిగా మాట్లాడడం వినిపించింది. సాధారణముగా ఇలాంటి విషయాలు కొనసాగుతుంటాయి, కార్యాలయములో ఇవి సర్వసాధారణము. ఇందులో ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. నేను ఇంటికి చేరుకున్నాను. సాయంత్రం వేళ తలుపు చప్పుడు కాగానే నేను తలుపు తీశాను. మియాం గారు నిలబడి ఉన్నారు. వారిని చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ రోజు కార్యాలయంలో నేను నీతో కొంచం కఠినంగా వ్యవహరించాను. అందుకే నేను మీతో క్షమాపణలు అడుగుటకు వచ్చాను. వీరు ఇలా అడుగుతారని నేను ఏనాడు ఊహించలేదు. ఆ సమయం నుండి నేను వారి అభిమానిగా మారపోయాను. ఇదే విధముగా ఒక సహాయకుడు కూడ వ్రాసాడు. ముందుగా నన్ను తిట్టడం జరిగింది, ఆ తరువాత క్షమించమని అడిగారు. ఇలాంటి మరొక సంఘటనను మరొక రు వ్రాసారు. ఏదో విషయంలో కార్యాలయంలో నాపై కోపం చూపించడం జరిగింది. ఆ తరువాత నేను ఇంటికి చేరుకొని అస్తఘ్‌ఫిరుల్లాహ్ చదవడం ప్రారంభించాను. ఇంతలోనే తలుపు తట్టిన శబ్ధం వినిపించింది. చూడగా మియాం అహ్మద్ గారు నిలబడి ఉన్నారు. వారునాతో ఈ రోజు నేను నీతో కఠినముగా వ్యవహరించాను కావున నన్ను మన్నించమని అడుగసాగిరి. ఆ తరువాత కారులో కూర్చొని ఇంటికి వెళ్ళిపోయిరి.

ముభష్షిర్ అయాజ్ గారిట్లు వ్రాసిరి. నేను ఖాలిద్ అనే సంచికకు ఎడిటర్‌గా పని చేయుచున్నాను. మహమూద్ బెంగాలి గారు ఆస్ట్రేలియా నుండి వచ్చిరి. వారిది ఒక ఇంటర్వ్యూ ఉండెను. వారు ఒక కథనమును ఇలా తెల్పిరి. మియాం అహ్మద్ గారు సదర్‌గా ఉన్నప్పుడు శిక్షణ తరగతులు నిర్వహించబడినప్పుడు వారు శిక్షణ తరగతులకు నాజిం ఆలాగా ఉండేవారు. తరగతులు పూర్తి అయిన తరువాత బిల్లులు ప్రవేశపెట్టినప్పుడు అందులో కొన్ని అణాలు అధికముగా ఖర్చు చేయబడెను. కొన్ని అణాలు అనగా కొన్ని పైసలు. సదర్ గారు ఈ బిల్లు చెల్లదని ఆ బిల్లును రద్దు చేసిరి. ఇందెంతో పెద్ద విషయం కాదుకదా? అని నేనే స్వయముగా వారి వద్దకు వెళ్ళాను. కేవలం కొన్ని అణాలే కదా ఎక్కువ ఖర్చు చేసింది. ఇది పెద్ద ఖర్చు కాదు కదా?. ఒకవేళ మీరు ఇవ్వనిచో నేనే ఈ బిల్లును నా వైపు నుండి చెల్లించెదనని సమాధానం ఇచ్చాను. అందుకు వారు సమస్య జేబులో నుండి ఖర్చు చేయడం కాదు. వాస్తవానికి నేను మీకు నేర్పదల్చుకున్నదేమనగా జమాఅత్ ధనమును ఎంతో ఆలోచించి ఖర్చు చేయాలి. ఇందుకు జమాఅత్ నిబంధనలు, విధానాలు గలవు. వాటిని మనము అనుసరించాలి. ఒకవేళ ఖర్చు అధికముగా ఉన్నచో ముందు అనుమతి తీసుకొని ఆ తరువాత ఖర్చు చేసినచో బాగుండేది. బెంగాలి గారు మరల ఇట్లనిరి. వారు నేర్పిన ఈ పట్టు నాకు జీవితాంతం ఉపయోగపడింది. ఖిలాఫత్ పట్ల కూడ వారికి ఎంతో అభిమానం ఉండేది. ఒకసారి ఒక ఇఫ్తా కమిటిలో జకాత్‌ను గూర్చి చర్చ జరుగుతుంది. ఇఫ్తా వారు ఒక నివేదికను సిద్దం చేశారు. బహుశా నాకు తెలిసి గుఱ్రాలపై జకాత్ ఉండదు అనే విషయంపై చర్చ జరుగుతుంది. దానిని నేను రద్దు చేశాను. మరల పున పరిశీలించండి అని ఆదేశాలు జారి చేశాను. ఐఖ్యత కావలసింది. ఎన్నో కమిటీలు ఏర్పడ్డాయి. ప్రతి సారి ఉలమాలు పెద్ద పెద్ద చర్చలు చేసేవారు కాని ఫలితంకు చేరుకునే వారు కాదు. చివరికి సదర్ గారు వీరిని ఆ కమిటికి సదర్ గా నియమించిరి. అక్కడ కూడ ఉలమాలు చాలా తయారితో వచ్చిరి. నేను చెప్పిన విషయానికి వ్యతిరేకముగా సమాధానాలు ఇచ్చుటకు సిద్దంగా ఉన్నారు. వారు కొంత సేపు వరకు వారి సంభాషణలను విన్నారు. మరల ముభష్షిర్ అయాజ్ గారు ఇలా తెల్పిరి. కొద్ది సేపటి తరువాత ఎంతో ఆవేశంతో ఒక ప్రక్క ఖలీఫా గారు తీర్మాణం చేసినప్పుడు ఆ విషయంలో మీరు ఎందుకు ఆలోచిస్తున్నారు. అందుకు భిన్నముగా ఎందుకు చర్చలు జరుపుచున్నారని హెచ్చరిస్తూ ఆధారాలన్నింటిని ఖండించిరి. ఎవరు ఎంత పెద్ద పండితుడు అని కూడ వారు అక్కడ చూడలేదు. వారు అహ్మదియ్య చరిత్ర, జమాఅత్ సంఘటనలు, ఉల్లేఖనాల విషయంలో వారు ఇన్‌సైక్లోఫిడియా లాంటి వారు. ప్రస్థుతం నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్రను వ్రాస్తున్నాను అర్థం కాని చోట నేను వారినే సంప్రదించేవాడిని.

వీరి కార్యాలయ సేవకుడు ఒకరు ఇట్లు వ్రాసిరి. నజారత్ దీవాన్ నుండి వీరి తబాదిలా నాజిర్ ఆలాగా అయినప్పుడు స్వయముగా వీరు మాతో కలవడానికి వచ్చి, నేను మీతో వీడ్కోలు తీసుకోవడానికి వచ్చాను అని తెల్పిరి. అందుకు మేము దు:ఖములో మునిగిపోతిమి. మియాం గారు మీరు ఇక్కడే ఉండండి. లేదా మమ్ములను మీతో పాటు తీసుకవెళ్ళండి అని విన్నవించుకోగా, నేను ఖలీఫతుల్ మసీహ్ ఆదేశంలో వెళ్ళుచున్నానని చిరునవ్వుతో సమాధానం ఇచ్చిరి. అనంతరం తమ దేవుని ఆదేశంతో అతని వద్దకు చేరుకొనిరి.

ప్రతి ఒక్కరు తమసమయం వచ్చినప్పుడు వెళ్ళవలసి ఉండును. కాని అల్లాహ్ తాలా ప్రీతి కొరకు తమ జీవితంను జీవించుటకు ప్రయత్నించేవారే అదృష్టవంతులు. అల్లాహ్ తాలా వారి స్థాయిని అంతస్థును పెంచుగాకా!, వారి సత్కార్యములను అవలంభించుటకు వారి పుణ్యములను కొనసాగించుటకు వారి సంతానంను అనుగ్రహించుగాకా!. వారు విశ్వసనీయతతో ఏ విధముగా తమ అంకిత భావపు బాధ్యతలను నిర్వహించినట్లు, తమ సేవలను అందించినట్లు సర్వ జీవిత అర్పితులు కూడ, పదవి దారులు కూడ ఇందుకు అనుగ్రహించబడుదురు గాకా!. సత్యవంతులు, పుణ్యులు, విశ్వసనీయత గలవారు, మినమ్రత, విధేయతతో సేవలందించు సేవకులను జమాఅత్‌కు అల్లాహ్ తాలా భవిష్యత్తులో కూడ అనుగ్రహించుగాకా!.

నేను చదువించ వలసిన రెండవ జనాజ గౌ౹౹ దీపాను ఫ్రుఖూత్ గారిది. వారు జనవరి 26న 47 సంవత్సరాల వయస్సులో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు క్రైస్తవ మతం నుండి అహ్మదియ్యత్‌లో చేరిరి. అహ్మదియ్యత్ స్వీకరించిన నాటి నుండి నిర్ధిత సమయములో నమాజ్ సలుపేవారు. తహాజ్జుద్ చదివేవారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించేవారు. వారు ఇస్లాం స్వీకరించినప్పుడు వివిధ వ్యాధుల వలన మరణశయ్యపై ఉండిరి. వీరు అల్లాహ్ తో కలసినప్పటి నుండి వీరి హృదయం క్రొత్త శ్వాస తీసుకొంటుందని ముస్లిమేతరులైన వారి వైద్యులు తెలిపేవారు. ఇస్లాం అహ్మదియ్యత్ స్వీకరించక ముందు వారికి హైపటైటిస్ సి వ్యాధి సోకెను. కాని బైఅత్ చేసిన తరువాత అల్లాహ్ తాలా వారికి మహిమాన్వితముగా స్వస్థత కలిగించెను. ఈ మహిమానిత్వముగా స్వస్థత తమ కుటుంబ సభ్యులతో పదే పదే ప్రస్తావించేవారు. రెండు సార్లు వీరు నాతో భేటి అయ్యారు. ప్రతి సారి చాలా విశ్వసనీయత, వినమ్రతను ప్రదర్శించిరి.

అల్లాహ్ తాలా వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా! క్షమాపణ , కరుణతో వ్యవహరించుగాకా! వారి కుటుంబ సభ్యులు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించే భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

విషయము పురుషులు ధార్మికత కలిగిన స్త్రీలను వివాహమాడవలెను. ప్రతి తల్లి స్వయముగా ధార్మికురాలగుటకు ప్రయత్నించవలెను. అందుకే అధార్మికురాలైన తల్లి సంస్కరణ చేయు యోగ్యతకు అర్హురాలు కాదు. సాధారణ నిబంధన ఏమనగా పుణ్య సంతానము కలుగుటకు, సంతానమును చక్కగా తీర్చిదిద్దుటకు ధార్మికురాలైన తల్లి తప్ప అధార్మికురాలైన తల్లి అసలు సంస్కరణ చేయనే చేయలేదు. మంచి తల్లుల పర్యవేక్షణలో సంస్కరణ పొందు పిల్లలు దివారాత్రులు తమ తల్లుల సత్కర్మలు అనగా నమాజ్, ఉపవాసము, పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము, దాన ధర్మములను చూచెదరు. ఇదే విధముగా వారి తల్లి రాత్రింబవళ్లు పిల్లల కర్మలను గమనించును. ప్రతి విరుద్ధ విషయము, శాసనమునకు వ్యతిరేకమైన చర్యపై వారిని హెచ్చరించును. ప్రేమానురాగము, ఆప్యాయతతో వారిని ఉపదేశించును. మనము ఈ విషయమును మరో రకంగా కూడ అర్థము చేసుకోగలము. ప్రపంచ చట్టము, పద్ధతి కూడ ఇందుకు సాక్ష్యముగా యున్నది. ఒక మంచి కుమ్మరి మాత్రమే మంచి పాత్రలను సిద్ధము చేయగలడు. ఒక మంచి వ్యవసాయదారుడు మాత్రమే మంచి పొలములో పంటను పండించగలడు. ఒక అనుభవరహిత వ్యవసాయదారుడు తన పొలములో మంచి పంట పండించలేడు. ఇదే విధముగా కుమ్మరి తన వృత్తిలో నైపుణ్యరహితుడైనచో మంచి అందమైన పాత్రలు సిద్ధము చేయలేడు. ఇదే విధముగా సంతాన శిక్షణ విషయములో కూడ తల్లుల సరియైన సంస్కరణ కానంత వరకు సంస్కరణ సరిగ్గా జరగదు. మనము సంతాన సంస్కరణలో నిపులము కానంత వరకు మన భావితరాలను సరిగ్గా చక్కదిద్దలేము. అందుకే ఒక పుణ్యమైన తల్లి ప్రతి సత్కర్మ ఆమె సంతానము కొరకు అందమైన ఆదర్శముగా మారును. తమ పిల్లల చెవులలో పడుచున్న తల్లి ప్రతి మాట విషపరిహార ఔషధమై వారి నర నరాలలో ప్రవహించి వారి రక్తములో భాగమై ఒక క్రొత్త జన్మకు కారణమగును. ప్రపంచము ఈ విషయమును అర్థము చేసుకున్నచో బాగుండును. ఇంటి యజమాని ఈ రహస్యమును అర్థము చేసుకొనుగాక! జాతుల నాయకులు ఈ విషయమును అర్థము చేసుకొనుగాక! పిల్లల తల్లులు ఈ విషయమును అర్థము చేసుకొనుగాక! తమ శిక్షణకు ఉత్తమమైన, సహజ సాధనము తల్లి ఒడి అని పిల్లలు కూడ అర్థము చేసుకున్నచో ఎంతో బాగుండును. కనుక ఓ నా ప్రియమైన సోదరీమణులారా! కుమార్తెలారా! నేటి తల్లులు లేదా రేపు తల్లులు కానున్న కూతురులారా! జాతిని వినాశన గుండము నుండి తప్పించి ప్రగతిపథమున నడిపించదలచినచో వినుము, గుర్తుంచుకొనుము. తమ ఒడులను సత్కర్మల ఒడులుగా చేయుట కంటే గొప్ప మార్గము మరొకటి లేదు. దుష్టత్వమును అంతము చేయు, పుణ్యమును ముందుకు తీసుకెళ్ళే, షైతాన్‌ను దూరము వెడలగొట్టి, దయామయుడైన అల్లాహ్ వైపు ఆకర్షించే నైపుణ్యము తమ ఒడులలో పుట్టించుకొనుము.

కనుక తమ సంతాన శిక్షణ కొరకు ముఖ్యమైన విషయమేమనగా పిల్లలను ప్రభావితం చేసేవిధముగా, వారిని అల్లాహ్ తఆలా సమీపమున చేర్చుటకు మొట్ట మొదటగా మనము మనలను సంస్కరించుకోవలెను. ఈ విషయము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా ఇట్లనిరి.

"బాలుడు స్త్రీ చేతిలో యుండును. మాట్లాడుట కూడ బాలుడు తన తల్లి ఒడిలోనే నేర్చుకొనును. భావాలు కూడ తల్లి ద్వారనే నేర్చుకొనును. తల్లి వల్లనే ఆలోచన శక్తి మెరుగుపడును. యదార్థమేమనగా అన్ని విషయములు అతడు తల్లితోనే నేర్చుకొనును. నేను భవిష్యత్ తరాలను సంస్కరించుతానని స్త్రీ సంకల్పించినచో పెద్ద పెద్దలు చేయలేని పనిని శాశ్వతముగా చేయగలరు. ఆకాశములో దేవుని రాజరికము యున్నట్లు భూమిపై కూడ ఏర్పడును. హజ్రత్ మసీహ్ ఎంతో చింతనతో ఇట్లనిరి. ఓ అల్లాహ్! నీ రాజరికము ఆకాశములో యున్నట్లు భూమిపై కూడ ఏర్పడుగాక! ప్రతి విశ్వాసి హృదయములో ఇటువంటి స్ఫూర్తియే ఏర్పడవలెను. వాస్తవమేమనగా ఆకాశములో అల్లాహ్ తఆలా రాజరికము దేవదూతల వలన కొనసాగుచున్నది. స్త్రీలు దీనిని స్థాపించుటకు సంకల్పించినచో భూమిపై కూడ అలాగే ఏర్పడవచ్చును. పురుషులు కేవలం తమ కాలమును సంస్కరించగలరు. కాని స్త్రీలు భావితరాలను ధర్మముపై స్థాపించగలరు." (అన్వారుల్ ఉలూమ్ సంపుటి 22 పుట 16)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ సంతానము కొరకు దుఆ చేయు అను అంశమును ప్రస్తావించుచు ఇట్లనిరి.

"నా పరిస్థితి ఎట్లున్నదనగా నేను నా మిత్రులు, సంతానము, భార్య కొరకు దుఆ చేయని నమాజ్ అంటూ లేదు. తల్లిదండ్రులు చాలా మంది తమ సంతానమునకు దుష్ట అలవాట్లు వేయుచుందురు. ఆరంభములో అతడు దురలవాట్ల నేర్చుకున్నప్పుడు వారు వారిని హెచ్చరించరు. కావున వారు రోజు రోజుకు ధైర్యము, సాహసమును ప్రదర్శించుతారు....సమీప బంధుత్వములను ఖాతరు చేయని వ్యక్తి విశ్వాసము ఎన్నడు దృఢపడదు. దానినే పొందనప్పుడు అతనితో మరేమి ఆశించగలము ? సంతాన కోరికను అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు ప్రస్తావించెను.

رَبَّنَا هَبْ لَنَا مِنْ اَزْوَاجِنَا وَذُرِّيّٰتِنَا قُرَّةَ اَعْيُنٍ وَّاجْعَلْنَا لِلْمُتَّقِيْنَ اِمَامًا (الفرقان:75)

(అల్‌ఫుర్ఖాన్:75) అనగా ఓ మా ప్రభువు! మాకు మా జీవిత సహచరుణుల నుండి, మా సంతానము నుండి మా కళ్ళకు చల్లదనము ప్రసాదించుము. వారు పాపముల జీవితము గడపకుండా దయామయుని దాసుల వలె జీవితము గడిపినచో, ప్రతి విషయములో అల్లాహ్ తఆలాకు ప్రాధాన్యతనిచ్చినప్పుడు మాత్రమే ఇది సాధ్యగమును. అనంతరం ముందట స్పష్టముగా తెలిపెను. وَاجْعَلْنَا لِلْمُتَّقِيْنَ اِمَامًا అనగా మాకు నిష్ఠాపరులకు మార్గదర్శకులుగా (ఇమామ్) చేయుము. అనగా ఇది నిష్ఠాపరుని దుఆ కూడ అయ్యేను."

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 562,563 క్రొత్త ఎడీషన్)

ప్రియ సోదరీమణులారా! సంతానమును సంస్కరించుటకు అన్నిటికంటే ముఖ్యమైన విషయము వారు పుట్టక ముందే వారి కొరకు దుఆ చేయవలెను. ఈ దుఆలే వారి శిక్షణ, సంస్కరణకు చాలా చక్కగా సహకరించును. హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"భావితరాల సంస్కరణ బాధ్యత తల్లులది, అంతే కాక బాలుడు జన్మించక ముందే ఈ బాధ్యత మొదలగుననే విషయము చాలా ప్రాథమిక విషయమని అందరికి తెలుసు. ఎందుకనగా బాలుడు జన్మించే ఆశ యున్నప్పటి నుండే దుఆలు చేయడం మొదలు పెట్టి, ఒక చింతనతో దుఆలు మొదలు పెట్టినప్పుడు అనంతరం ఆ దుఆలు ఆ బాలుని జీవితమంతా, యవ్వనము నుండి వృద్ధాప్యము వరకు అతని వెంట యుండును. పిల్లలు పుట్టక ముందే పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశము మేరకు ఈ బాలుడు సత్యవంతుడు కావాలని, అల్లాహ్ నామ గొప్పతనము కొరకు ప్రయత్నించువాడు కావాలని, అతన్ని ఆరాధకుడు కావాలని, అతని ఆదేశములను పాటించువాడు కావాలని పిల్లల కొరకు ఇటువంటి వ్యాకులతతో దుఆలు చేసినప్పుడు తల్లులు కూడ స్వయముగా తమ కర్మను సంస్కరించుకొందురు. మేము దుఆలు మాత్రమే చేయుచున్నాము, ఆచరించడం లేనందున ఆ దుఆలు ఆమోదించబడవు, ఆ దుఆల ఫలితము పిల్లలకు దక్కదు, ఆ సంస్కరణ ప్రభావము పిల్లలపై పడదని వారికి తెలియును. మేము మా భావితరాలను ప్రపంచ దుష్టత్వముల నుండి రక్షించుకోవాలని కూడ వారికి ఆలోచన కలుగును. ప్రపంచ మలినముల సుడిగుండములో చిక్కుకోకూడదని కూడ మనము పర్యవేక్షించవలెను. సరియైన రీతిలో సంస్కరణ జరుగుటకు మన మాటలు, చేతలలో ఎలాంటి వ్యత్యాసము యుండకూడదు. పిల్లలు పుట్టిన తరువాత మనము కూడ దుఆలు చేయడం నిలిపివేయకూడదు. మన పిల్లల మేలు, శిక్షణ కొరకు మనలను పుట్టించిన వానిని ఆరాధించవలెను. ఆరాధన నియమములను పాటించుచు ఆరాధించవలెను. అల్లాహ్ తఆలా ఆదేశించిన విధముగా మన కర్మలను మార్చుకోవలెను. ఈ విధముగా పిల్లలను సంస్కరించుకొన్నప్పుడు వారెన్నడు వినాశనమునకు గురికారు. వారు నమాజుల వైపు కూడ దృష్టి సారింతురు. వారు జమాఅత్ వ్యవస్థతో ముడిపడియుందురు. దానిని పాటించువారగుదురు. వారు ఖిలాఫత్‌ను కూడ ప్రేమించువారగుదురు. ఈ విధముగా వారు అల్లాహ్ తఆలా శుభములను కూడ పొందువారగుదురు, అతని శుభములకు వారసులగుదురు. మీరీ ప్రాథమిక విషయమును అర్థము చేసుకొంటూ తమ దుఆల పట్ల ఎన్నడు నిర్లక్ష్యము వహించరని, యూరప్ ప్రాపంచిక వాతావరణము మిమ్ములను ఎన్నడు దైవస్మరణ నుండి దూరము చేయదని, మీరు తమ సాంప్రదాయాలను రక్షించుకుంటారని నేను ఆశించుచున్నాను."

(అల్ ఇజ్హార్ లిరుఖువాతిల్ ఖుమారి సంపుటి 3 పుట 104,105)

(రాబోవు సంచికలో)

( 12 వ పేజి తరువాత చదువుము)

నేనే దాని గ్రుడ్డును తీశాను అని సమాధానం ఇచ్చెను. అందుకు హుజూర్ (స) దానిపై దయ చూపిస్తూ, దాని గ్రుడ్డును దాని చోట పెట్టి రమ్మని హెచ్చరించిరి.

మరొక ప్రస్తావనలో ఈ విధముగా గలదు. సుదూర ప్రయాణాలలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు వంతులు వంతులుగా జంతువులపై ప్రయాణించే వారు. తద్వారా ఆటంకములు గల దారులలో, ఇసుక దిబ్బలలో, అధిక బరువు వలన జంతువులకు ఎలాంటి ఇబ్బంది మరియు బాధ కలుగకూడదనేది ముఖ్యోద్దేశం. బలిష్టముగా లేని జంతువుపై ముగ్గురుగాని, అధిక బరువును గాని మోపినచో హుజూర్ (స) అయిష్టాన్ని వ్యక్తపర్చేవారు. అనగా హుజూర్ (స) జంతువులకు విశ్రాంతిని కల్పించుటకు, వాటి సేద తీరుటకు ప్రయాణం మధ్యలో కొంత సేపు విడిది చేసేవారు. జంతువులను కౄరముగా గాయపర్చడంను, మొక్కుబడులు తీర్చుకొనుటకు లేదా తమ ప్రమాణాలను పూర్తి చేసుకొనుటకు జంతువులను సజీవంగా ఉన్నప్పుడే వాటి నుండి మాంసమును వేరు చేయడంను నిషేదించిరి. పైగా అట్టి చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తపర్చేవారు.

అదే విధముగా అల్లాహ్ మార్గములో ఉపయోగపడే యుద్ధపు గుఱ్ఱాలను అమితముగా ప్రేమించేవారు. వారి (స) ఈ ప్రేమను తమ అనుచరులలో మరియు ఇతర ప్రవక్తలలో ఎక్కడ కూడ మనకు కనిపించలేనంతగా వ్యాపింపజేశారు. వాటిని "సేవకులు" అనే భిరుదుతో సత్కరించేవారు. వాటి ఆరోగ్యము పట్ల, వాటి ఆహార, పానీయాల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపమని ఆదేశించేవారు. ఈ విధముగా వారు తన సమాజంతో ఇలా ఉపదేశించారు. " అల్ ఖైలు మాకూదున్...... యౌమిల్ ఖియామతి" అనగా అంతిమ దినము వరకు నా సమాజము కొరకు గుఱ్ఱముల నొదిటిపై అల్లాహ్ తాలా శుభమును కల్పించాడు."

(బుఖారి, హదీస్...)

అదే విధముగా ఒంటెలు మరియు మేకల లాభము గురించి తెల్పుచూ తమరు (స) ఇలా ఉపదేశించిరి. " అల్ ఇబలి అజ్ల అహ్లిహ్.......బరకతి" అనగా ఒంటె తన యజమానుల కొరకు గర్వకారిగా, గౌరవముగా మరియు మేకలు తమను పోషించు వారి కొరకు భాగ్యముకు కారకముగా ఉండునని తెల్పిరి.

ఒక హదీస్‌లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కోడిని దూషించకుము ఎందుకనగా అది నమాజ్ కొరకు మేల్కొలుపునని తెల్పిరి.

(అబూదావూద్ ....హదీస్ 191)

దాహంతో ఉన్న ఒక కుక్కకు నీరు త్రాగించి స్వర్గమునకు అర్హురాలైన వ్యభిచార స్త్రీ మరియు ఒక పిల్లిని ఆకలి దప్పికలతో ఉంచడం వలన నరకం వెళ్లిన మరొక స్త్రీ సంఘటనలను వినిపించి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జంతువులతో ఉత్తమముగా వ్యవహరించుటను గూర్చి, వాటి ఆకలి దప్పికలను తీర్చినచో దేవుడు ఎంతో ఎక్కువ పుణ్యమును, ప్రతి ఫలమును అందించునని బోధించిరి. ఈ విషయాల వైపు శ్రద్ధ కల్పించిరి.

అజ్ఞాన కాలంలో జంతువులతో చాలా నీచముగా ప్రవర్తించే వారు, ఆచారము పేరుతో వాటిని రకరకాలుగా హింసించేవారు. ఇరులోకాల కరుణామయుడు హజ్రత్ నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజం వారిని ఆచారాల పేరుతో లేదా మరే విధముగానైనా జంతువులకు ఎలాంటి హానిని తలపెట్టరాదని బోధించిరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) గారి కథనము ప్రకారము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తహ్‌రీష్ బైనుల్ బహాయిమి " అనగా జంతువులను పరస్పరము పోట్లాడింపజేయుటను నిషేదించేవారు.

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర) గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి. జంతువుల చెవులు, ముక్కులు కోయువారిని అల్లాహ్ శపించును. అంతే గాకుండా జంతువులను గురిపెట్టి వేదించడం లేదా క్రీడా, వినోదాల పేరిట జంతువులను పరుగెత్తించడం వంటివాటిని దేవుడు అయిష్టపడునని హెచ్చరించిరి.

అదే విధముగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కౄరమైన, హాని తలపెట్టే జంతువులను అనగా, పాములు, తేళ్ళు మొ॥ వాటిని చంపుటకు అనుమతి నిచ్చిరి. ఎందుకనగా వాటిని చంపుటలో ఉపకారం మరియు మేలు గలవు. కాని వాటిని కూడ హింసాత్మక పద్ధతిలో చంపకూడదని ఆజ్ఞాపించిరి. అదే విధముగా జంతువులను హతమార్చుటను, వాటిని అగ్నిలో పడవేయుటను జగత్తు ప్రవక్త, దయాసాగరుడు సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించిరి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వధించే జంతువులతో కూడ ఉన్నతముగా వ్యవహరించమని బోధించిరి. నీవు వధించేటప్పుడు మేలైన పద్ధతిని అనుసరించుము. అనగా తమ కత్తిని పదును చేసుకొని, జంతువుకు విశ్రాంతిని కల్పించుము.

(తిర్మిజి .........)

మొత్తానికి హుజూర్ (స) దయ, అనుగ్రహం, వైభవమును కేవలం మానవ జాతిలోని అన్ని వర్గాల వారికే ప్రత్యేకించకుండా ఆయా సుగుణాల విస్తృతము జంతువులను కూడ వరించినది. అంతేగాకా హుజూర్ (స) జంతువుల ప్రాణాలను కాపాడుటకు కృషి చేశారు. వాటికి తమ దయ, అనుగ్రహము నీడల నుండి పుష్కలముగా భాగ్యమును ప్రసాదించారు.

ప్రేమతో గాయపర్చారు తమరు- ఆధారాలతో మెప్పించారు తమరు.
అజ్ఞానమును దూరం చేశారు తమరు- శాసన గ్రంథమును సంపూర్ణము చేశారు తమరు.
పవిత్రములను, అపవిత్రములను స్పష్టము చేశారు- అలైకస్సలాతు అలైకస్సలాము

మహోన్నత ఉపకారి అయిన ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిపూర్ణమైన ఛాయ రూపమైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ పంక్తులతో నేను నా వ్యాసమును ముగిస్తున్నాను. వారు (అ) ఇట్లు తెల్పిరి:

"నేను ఎల్లప్పుడు ఆశ్చర్యకర దృష్టితో చూచెదను, అది ఏమనగా, ఈ అరబీ ప్రవక్త ఇతడి నామము ముహమ్మద్, (అతడిపై వేల వేల అనుగ్రహములు మరియు శాంతులు) ఇతడు ఎంతటి ఉన్నత స్థానము గల ప్రవక్త. ఇతని ఉన్నత స్థానపు అవధు తెలియడం లేదు. మరియు అతని పవిత్ర స్వభావమును అంచనా వేయడం మానవుడి తరం కాదు, అతడు దేవుడుని అమితముగా ప్రేమించాడు. మానవజాతి పట్ల గల సానుభూతికి అతడి మనస్సు కరిగి పోయింది. అందువలనే అతడి హృదయ రహస్యమును తెలిసిన దేవుడు అతడిని ప్రవక్తలందరిపై మరియు పూర్వీకులపై చివరి వారిపై ఔన్నత్యమును ప్రసాదించాడు.

(హఖీకతుల్ వహీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 22పుట )

ప్రవక్త ప్రాధాన్యత వారు మానవజాతి పట్ల చూపే నిజమైన సానుభూతి కార్యకలాపాల వలన నిరూపితమవుతుంది. ప్రవక్తలందరి కంటే ఎక్కువగా ఈ సానుభూతి కార్యకలాపాలు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వార వెలువడినచో, ఓ సర్వ జనులారా! లెమ్ము, ఆ సుగుణాలలో ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు ప్రపంచంలో మరేవారు సాటి లేరని సాక్ష్యమివ్వుము.

సృష్టిని ఆరాధించే అంధులు ఈ వేల కొలది నిజమైన సానుభూతి ఉదాహరణలను చూపించినా ఈ పుణ్యప్రవక్తను గుర్తించడం లేదు.

(తబ్లీగ్ రిసాలత్ ............................)

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం ఒక గొప్ప సఫలీకృత జీవితము. తమరి నైతిక లక్షణాలు, తమ పవిత్ర శక్తి, దృఢ సంకల్పము, మరియు తమ బోధనల శ్రేష్టత, సంపూర్ణతలు, తమ ఆదర్శవంతమైన జీవన విధానము, తమ ప్రార్థనల స్వీకరింపు మనకు అన్ని విధాలుగా, అన్ని అంశాలలో ప్రకాశించు నిదర్శములను, చిహ్నాములు. వాటిని చూసి అవివేకి కూడ **తకులుకూ బిల్ ఇఖ్లాక్** అనగా అల్లాహ్ యొక్క సంపూర్ణ ఆదర్శవంతుడు, పరిపూర్ణ మానవుడు అని ప్రతి ఒక్కరు అంగీకరించెదరు. కాని అందుకు కావలసిన నిబంధన ఏమిటనగా, వారి హృదయాలలో వైరము, మొండి తనము ఉండకూడదు.

(అల్ హఖమ్..)

**యారబ్బి సల్లె అలా నబియ్యిక దాయిమన్**

**ఫి ఆజహిద్దునియా వ బాసిన్ సాని.**

వ ఆఖిరుద్దావ అన అనిల్ హంద్ లిల్లాహి రబిబ్బల్ ఆలమీన్.

**సమాప్తం**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 15 MAR 2018 Issue No. 11

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadardqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జగత్తు దయానుసాగరుడి స్థానములో.

(మహిళలతో, బాలలతో, బానిసలతో మరియు జంతువులతో సత్ప్రవర్తన దర్పణములో)

(వ్యాస కర్త: ఇబ్రాహీం సర్వర్ మురబ్బి సిల్‌సిలా, ఖాదియాన్. అనువాదం : ముహమ్మద్ అక్బర్ తమ్మడపల్లి)

**(గత సంచిక తరువాయి, చివరి భాగం)**

మరొక ప్రస్తావనలో ఇలా గలదు. 23 సంవత్సరాల హింసా యుగము తరువాత హుజూర్ (స) విజేతగా మక్కాలో ప్రవేశించినప్పుడు తమరి హృదయము దేవుని కీర్తనతో పరిపూర్ణమై పోయినది. దేవుని దాసుల కొరకు పదమూడు సంవత్సరాల క్రితం తమరు తమ ప్రియమైన పట్టణమును వదల వలసి వచ్చినప్పుడు ఎంత అభిమానంను కల్గి ఉండిరో అంతే అభిమానం ఆ దేవుని దాసుల కొరకు ఆనాటికి వారి హృదయంలో యుండెను. ఆనాడు వారు బాహ్యముగా బలహీనులుగా ఉండిరి. కాని నేడు వారి వద్ద విజయము మరియు శక్తి ఉన్నది. అందువలనే ఈ రోజు మక్కా అవిశ్వాసుల హృదయం ఆందోళనకరముగా మారెను . కాని వారి (స) హృదయములో దాగి ఉన్న అంతరాత్మ కూడ ఓ ముహమ్మద్ ! నీవు కరుణాకృతి కల్గిన వ్యక్తివని పదే పదే గుర్తుచేసెను. కావున ఒక సాధారణ క్షమాపణతో కూడిన ప్రకటనతో పాటు బానిసగా భావించబడే ఒక హబ్షి జాతికి చెందిన హజ్రత్ సయ్యిద్నా బిలాల్ (ర) ను కూడ తమరు విస్మరించలేదు. అందుకే హజ్రత్ బిలాల్‌ను తీవ్రముగా హింసించిన ఖురైష్ నాయకులను ఒకవేళ మీరు ఆశ్రయము పొంద దల్చినచో, ప్రాణ రక్షణ కోరుచున్నచో మీరు హజ్రత్ బిలాల్ (ర) మరియు వారి సోదరుడి జండా క్రిందకి రావలయునని తమరు (స) ప్రకటన చేశారు. ఆ విధముగా వారు (స) హజ్రత్ జైద్ (ర) ఆక్రోశములను గ్రహించి, ఈ విధముగా అందమైన ప్రతీకారంను తీసుకొని వారిని సంతోషపర్చిరి. సుబ్‌హాల్లాహ్ ఏమి ఉన్నత వైభవము ఆ సేవకుడిది. ఎంతటి ప్రియమైన యజమాని వారికి లభించెను.

పాఠకులారా! దయాసాగరుని (స) ఈ బోధనలన్నియు కేవలం వారి కాలము వరకే పరిమితమని భావించకుండా, వాటిని ప్రళయకాలం వరకు ఒక శ్వాశతమైన ప్రణాళికగా మరియు ఋజుమార్గము , ఇస్లామీయ శాసన గ్రంథములోని భాగమే అని గుర్తించాలి. కాని నేడు కొంత మంది ఇస్లాం విరోదులు ఈర్ష్య, అసూయ, వైరము, ఆగ్రహముతో మండిపోవుచు ఇస్లాం ధర్మము బానిసత్వంనకు పూనాది వేస్తుందని ఆరోపణలు చేయుచున్నారు. నవూజుబిల్లాహ్ మిన్‌జాలిక్.

పాఠకులారా! బానిసలుగా మార్చుకునే ఆచారమున్న ఆ కాలంలో మనషులను సంతలో పశువుల వలె అమ్మకాలు, కొనుగోలు చేసేవారు. అటువంటి కాలంలో తమను ఆదరించువారే లేరని భావించుకునే ఆ జాతిపై కరుణాకృతి దాల్చిన ప్రవక్త (స) సంపూర్ణ స్థాయిలో ప్రేమానురాగాలను ప్రదర్శించిరి. బాల్యంలో పిల్లలు తమ తల్లిదండ్రుల దయ, కరుణా ప్రదమైన చాయలో ఉండుటకు ఇష్టపడెదరు. కాని హజ్రత్ జైద్ (ర) హుజూర్ (స) గారి ఉన్నతమైన వ్యవహార శైలిని, పరిపూర్ణ వాత్సల్యమును చూసి తల్లిదండ్రులతో తిరిగి పోవుటకు తిరస్కరించెను. ఈ విధముగా జైద్ (ర) హుజూర్ (స) నకు విశ్వాసభరితుడిగా, మరియు స్వేచ్ఛయుత జీవితమునకు భిన్నముగా తమ యజమాని వద్ద బానిసగా ఉండుటకే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అందుకు హుజూర్ (స) ఆ బానిసను సంపూర్ణ వాత్సల్యంతో దత్తత తీసుకొని పుత్రిడిగా చేసుకొనెను. ఇలా సర్వ ధర్మముల చరిత్ర చూపలేని ఆదర్శమును, అనుగ్రహమును వారు (స) చూపిరి.

**జంతువుల పట్ల కరుణ :-**

జంతువులు కూడ అల్లాహ్ సృష్టియే. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేకచోట్ల పశువులను, చతుష్పాదులను ఒక చిహ్నముగా పేర్కొనెను. అంతేగాకా నీతిమార్గమును పొందుటకు వాటిని పరీక్షించమని సూచించెను. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విషయమును గూర్చి అన్‌ఆమ్ అనే ఒక అధ్యాయమే గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమస్త జీవులకు కృపాశీలురుగా పంపబడినారు. కావున వారు (స) జంతువుల పట్ల దయ మరియు కటాక్షములతో కూడిన ఆదర్శములను కూడ ప్రదర్శించారు. ఇతరులను కూడ ప్రదర్శించమని ఆదేశించారు.

ఒకసారి హుజూర్ (స) ఒక మదీనాకు చెందిన అనుచరుడి తోటలోకి ప్రవేశించారు. అక్కడ ఒక ఒంటె హుజూర్ (స) ను చూసి అరవసాగింది. దాని కళ్ళ నుండి కన్నీరు కారుచుండెను. హుజూర్ (స) దానిపై తన చేతిని కటాక్ష్యముతో నిమరగా అది ప్రశాంతమొందెను. తరువాత ఈ ఒంటె ఎవరిదని వారు (స) అడుగగా, ఒక అన్సారి నాదని సమాధానం ఇచ్చెను. అందుకు హుజూర్ (స) నీవు దీనిని ఆకలితో ఉంచుతున్నావు. శక్తికి మించిన పనిని దీనితో చేయించు కుంటున్నావని ఈ ఒంటె నాతో ఫిర్యాదు చేసింది. దేవుడు నిన్ను ఈ ఒంటెకు యజమానిని చేసినందున దీని విషయంలో నీవు దేవునికి భయపడుమని హెచ్చరించిరి.

(సునన్ అబూదావూద్)

హజ్రత్ సహల్ (ర) ఇలా తెల్పిరి, హుజూర్ (స) ఒక ఒంటెను చూసిరి. అది ఆకలితో ఉండడం వలన దాని పొట్ట నడుముకు అతుక్కు పోయినట్లు ఉండెను. దానిని చూసిన హుజూర్ (స) ఇది బలము లేని జంతువు, ఇది ఆరోగ్యముగా ఉన్నప్పుడు మాత్రమే దీని పై ప్రయాణము చేయుము. అంతేగాకా అది ఆరోగ్యముగా ఉన్నప్పుడు మాత్రమే దాని మాంసమును భుజించుమని సెలవిచ్చిరి.

(సునన్ అబూదావూద్..)

ఒక అనుచరుడు అబ్దుల్లాహ్ (ర) ఇలా తెలిపెను: ఒక ప్రయాణంలో మేము హుజూర్ (స)తో గలము. ఒక చిన్న పిచ్చుకను చూశాము. దానికి రెండు పిల్లలు గలవు. మేము దాని పిల్లలను తీసుకున్నాము. ఆ పిచ్చుక మాపై ఎగరసాగింది. హుజూర్ (స) ఆ పిచ్చుక నుండి దాని పిల్లలను దూరం చేసి దానికి ఎవరు ఇబ్బంది కల్గించారు, దాని పిల్లలను దానికి అప్పజెప్పండి అని హెచ్చరించిరి.

( (సునన్ అబూదావూద్..)

హజ్రత్ ఆయిషా (ర) ఇలా సెలవిచ్చిరి. ఒకరోజు నేను ఒక ఒంటె మీద ప్రయాణం చేస్తున్నాను. అది బద్దకముతో మధ్య మధ్యన ఆగుచు నన్ను ఇబ్బందికి గురి చేయుచుండెను. అందుకు నేను దానిని వేగంగా పరుగెత్తించుటకు ప్రయత్నించాను. హుజూర్ (స) ఆ దృశ్యంను చూసి కనికరముతో వ్యవహరించుమని సూచించిరి.

( సహీ ముస్లిం, కితాబుల్ ..)

హుజూర్ (స) తమ అనుచరులతో ఒకసారి ప్రయాణించసాగిరి. దారిలో ఒక చోట ఒక పక్షి గ్రుడ్డు కనిపించింది. ఒక అనుచరుడు ఆ గ్రుడ్డును తీసుకున్నాడు. అది గమనించిన పక్షి ఆవేదనతో, దు:ఖముతో కలవరపడుచూ హుజూర్ (స) పై ఎగరసాగెను. హుజూర్ (స) మీలో ఎవరు దీని గ్రుడ్డును తీసారు అని ప్రశ్నించగా ఒక అనుచరుడు హుజూర్

**( 11 వ పేజిలో చదవుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz